LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA HOTEL ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో
లంచ్ ఆఫర్

- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ కలవు.
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషాలిటీస్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే.

Phones : 2317777 -10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకృష్ణాయుడు సంపుటి : 73 సంచిక : 50 13.12.2002 శుక్రవారం 12 పేజీలు వెల : రూ.3.00లు వీరప్రధాన : నెల్లూరు వీరాంజనేయులు

జయలలిత తెగువలో వదో వంతు చంద్రబాబు చూపివుండినా ఈ దుస్థితి వచ్చేది కాదు!

నీటి కోసం రాష్ట్రమంతా రైతుల హాహాకారాలు!

రాష్ట్రంలో జల సంఘర్షణలు మొదలైపోయాయి. విశాఖ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు తదితర జిల్లలన్నింటిలోనూ నీటి కోసం రైతాంగం తిరగబడుతున్నారు. ఎప్పుడూ లేనిది సుభిక్ష ప్రాంతంగా పేరొందిన కృష్ణా, గోదావరి డెల్టాలలోనూ నీటి కోసం కటకటలాడి పోతున్నారు జనం. ఇటు త్రాగునీరు, అటు సాగునీరు - రెండింటికీ కరవే! దుర్భిక్షంలో నిత్య సహవాసం చేసే రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో కంటే కోస్తాలోనే ఈ అలజడి, ఆందోళన, ఆగ్రహం, ఆవేశం అధికంగా కన్పించడం విశేషం. వందేళ్ల చరిత్రలో ఎరుగని ఉత్పాతం - ఈసారి గోదావరి నదికి వచ్చింది. గోదావరి పరీవాహక ప్రాంతానికి వరదలు తప్ప కరవు అన్న పదమే తెలియదింత కాలం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలైతే మరీనూ! తమ పొలాలను మురుగునీటి బారినుంచి రక్షించుకోవడమే పెద్ద సమస్య వారికి. అటువంటిది ఈసారి వారి పొలాలు నిలువునా ఎండిపోతున్నాయి. విశాఖనగరానికి, ఉక్కు ఫ్యాక్టరీకి నీరందించే రైవాడ ప్రాజెక్టు రైతాంగం ప్రభుత్వంపై తిరగబడి, జైళ్లకు వెళ్తున్నది అందువల్లే! అదే పరిస్థితి నాగార్జునసాగర్ జలాశయంలోనూ ఏర్పడి వుంది. ఆ ప్రాజెక్ట్ క్రింద ఆయకట్టు సాగుమొదలైన 35 సంవత్సరాలలో ఇంతటి క్షామం ఎప్పుడూ ఎరుగరు. ఉన్న కొద్ది నీటిని సాగుకు, త్రాగడానికి సర్దలేక అధికార్లు సతమతమై పోతున్నారు. ఏ జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు ఆ జిల్లా అవసరాలే ముందు తీర్చాలని పట్టుబడుతుండడంతో అధికార్లకు దిక్కు తోచడం లేదు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పామకు కోపం అన్నట్లుంది వారి పరిస్థితి.

చాలా జిల్లాలలో అంతర్గతంగా కూడా ఇటువంటి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ప్రభుత్వం మాత్రం తాను చేయగల్గింది ఏదీ లేదని చేతులెత్తేస్తున్నది. సాధారణంగా నీటి సరఫరా, కరెంట్ సరఫరా వంటి వాటిలో జోక్యం చేసుకొని; తాను రోజూ సమీక్ష జరపడం వల్లే అవి బాగున్నాయని పదే పదే ప్రకటించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉలుకు పలుకు లేకుండా వుండిపోతున్నాడు. జిల్లాలలో నీళ్ల యుద్ధాలు ముమ్మరమౌతుంటే ఆయన మాత్రం జాతీయక్రీడలలో టెన్నీస్, బ్యాడ్మింటన్ ఆడుకొంటూ కాలక్షేపం చేస్తున్నారు.

ప్రభుత్వం, ప్రభుత్వ నేతలు ఇంత నిర్లక్ష్యం వహించడం వల్లే పరిస్థితి శృతి మించి పోతున్నదన్నది నిజం. కనీసం కృష్ణా డెల్టాలోనైనా ప్రభుత్వం రైతులను కాపాడి వుండవచ్చు. కర్ణాటకలోని ఆలమట్టి రిజర్వాయర్‌లో దాదాపు 200 టిఎంసిల నీరు నిల్వ వుంది. దిగువన వున్న నారాయణపూర్‌లోనూ 35టిఎంసిలు వున్నాయి. దాదాపు 600 చెరువులు, కుంటలు, చిన్న చిన్న రిజర్వాయర్‌లలో నీరు దాచుకొని వున్నారు.

కర్ణాటక నుంచి నీరు తరలించడమే దీనికి పరిష్కారం; కాని ఎందువల్లనో సిఎం మౌనప్రేక్షక పాత్ర ధరిస్తున్నాడు.

వారి నుంచి 50 లేదా 60టిఎంసిల నీరు రప్పించుకొని వుంటే కృష్ణ డెల్టాలో ఒక్క ఎకరం కూడా ఎండకుండా పంటను గట్టెక్కించి వుండవచ్చు. మూడు నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం, కర్ణాటకకు ఈ విన్నపం పంపింది. నీళ్లు ఇస్తే అందుకు బదులుగా కరెంట్ ఇస్తామని కూడా ప్రతిపాదించింది. కర్ణాటక ప్రభుత్వం మొదట్లో దీని పట్ల సానుకూలంగా స్పందించింది కూడా! అయితే ఉన్నట్టుండి ఆ ప్రభుత్వం మనసు మార్చుకొంది. ఆ ప్రభుత్వం మనసు మార్చడంలో ముఖ్యమంత్రి జయలలిత తెగువ ప్రదర్శించారు. ఆమె ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి కాకపోయినా, ఆమె ఎన్డీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇస్తున్నా, ఆమె ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి అయిన చంద్రబాబు నాయుడు

నెల్లూరు

* పొట్టి శ్రీరాములు పేరు మార్పులో రాజకీయవాదుల వికారపు పాత్ర
* ఎమ్మీ రాజేశ్వరమ్మ నెల్లూరు పరువు తీస్తున్నారు!

డోలేంద్ర

నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరిట పునఃనామకరణం చేయాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నది. వారు ఈ కోరిక కోరడం కొత్త కాదు. కొన్ని దశాబ్దాల నుంచి అట్లా అడుగుతూనే వున్నారు. పైనుండే వారు వినీవిననట్లు కాలం నెట్టుకొంటూ వస్తున్నారు. కాని ఇటీవల ఈ సందడి పెరిగిపోయింది. ఎవరో వైశ్య నాయకులు ఏదో లక్ష్యాన్ని మనసులో పెట్టుకొని పొట్టి శ్రీరాములు గారి పేరు పదే పదే ప్రస్తావనకు వచ్చేట్లు చేస్తున్నారు. వినతి పత్రాలు, ఉపన్యాసాలు పరిమితి దాటి ధర్నాలు, ర్యాలీల వరకు ఉధృతం చేశారు తమ ఉద్యమాన్ని.

ఇంత వరకు బాగానే వుంది. కాని నెల్లూరు జిల్లాకు చెందిన రాజకీయవాదులు గుడ్డెద్దు చేలోపడ్డట్లు ఈ ఉద్యమంలో పాలు పంచుకోవడమే వికారం కల్గిస్తున్నది. సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వీరికి తన మద్దతు ప్రకటించాడు; నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి నేరుగా వారి ధర్నాలోనే పాల్గొని, నినాదాలతో గొంతు కలిపాడు. చిన్న చితక నేతల సంగతి చెప్పనే అవసరం లేదు.

ఒక జిల్లా పేరు మార్పు విషయంలో రాజకీయవాదులు ఇంత తేలిక భావంగా వ్యవహరించడం ఏమి పద్ధతి? "నెల్లూరు" అనే పేరుకు వందలు, వేల సంవత్సరాల చరిత్ర వుంది. ఈ సుదీర్ఘ కాలంలో ఎందరెందరో మహనీయులు, మహాత్ములు, మహానేతలు ఈ గడ్డపై పుట్టి గతించి వుంటారు. పొట్టి శ్రీరాములు కాని, ఆంధ్ర రాష్ట్రం కాని ఈ సుదీర్ఘ చరిత్రలో ఒక స్వల్ప భాగం మాత్రమే. గతించిన మహానేతల పేరిట జిల్లాల పేర్లు మార్చడం మొదలు పెడితే ప్రతి వందేళ్లకు ఒకసారి పేరు మారిపోవలసి వస్తుంది కదా? ప్రకాశం, రంగారెడ్డి జిల్లాలను ఎత్తి చూపుతుంటారు ఈ ఉద్యమకారులు. అయితే అవి రెండూ కొత్తగా ఏర్పడినవి. వాటికంటూ ఏదో ఒక పేరు పెట్టాలి కాబట్టి, అప్పటికి ప్రాశస్త్యంలో వున్న నేతల పేర్లు పెట్టారు. నిజానికి ఆ నేతల ప్రాభవమే కాదు - వారి పుట్టుపూర్వోత్తరాలు కూడా అప్పుడే జనం స్మృతి పథంలో నుంచి వెరగిపోతున్నాయి. 'రంగారెడ్డి' అనే నాయకుడెవరో అతడు తమ ప్రాంతానికి చేసిన సేవ ఏమిటో ఆ జిల్లావాసులలో ఎందరు చెప్పగలరు? నెల్లూరును ఆ జిల్లాలతో పోల్చతం పొరపాటు.

అసలు పొట్టి శ్రీరాములుకు, నెల్లూరుకు ఏమిటి సంబంధం; చనిపోయింది మద్రాసులో; అంత్యక్రియలూ అక్కడే జరిగాయి. హరిజన దేవాలయ ప్రవేశం కోరుతూ వేణుగోపాలస్వామి గుడి వద్ద నిరాహార దీక్ష చేయడమొక్కటే ఆయన నెల్లూరులో నడిపిన ఉద్యమం. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వల్ల నెల్లూరుకు ప్రత్యేకంగా కల్గిన లాభం కూడా ఏమీ లేదు. శ్రీరాములు గారి ఆత్మబలిదానాన్ని తక్కువ చేసి చూపడం నా ఉద్దేశం కాదు. కాని ఆ ఆత్మార్పణకు అంజలిగా 'నెల్లూరు' అని పేరును అర్పించమనడం మాత్రం సమంజసం కాదు. రాజకీయవాదులు ఇవేవీ ఆలోచించకుండా వైశ్యుల ఓట్లు పోతాయనే భయంతోనో, వాటిని పొందుదామనే దురాశతోనో ఎగబడడం వికారం కల్గించదా మరి?

ఇటువంటి సున్నిత భావోద్రేక సమస్యలపై వ్యక్తిగతంగా కాని, పార్టీపరంగా కాని ఒక విధాన నిర్ణయం తీసుకుని, దానికి నిబద్ధతతో కట్టుబడి వుండడం రాజకీయవాదుల కనీసధర్మం. తెలుగుదేశం కాని, కాంగ్రెస్ పార్టీ కాని నెల్లూరు పేరు మార్పును తమ విధానంగా ప్రకటించలేదు. అసలు దీనిపై కనీసపాటి చర్చ సైతం జరపలేదు. గాలి వాటాన తేలిపోయే తాలూతరక స్వభావం మన ప్రజాప్రతినిధులలో ప్రబలి పోతు

కొరవ 6వ పేజీలో

మునిసిపల్ స్వాహాకు కమీషనరే రుత్విక్కు!

నెల్లూరు మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు గారు పెద్ద డ్రామా ఆర్టిస్ట్ అట; స్టేజి మీద నాటకాలు వేయడం ఆయనకు మహాసరదా! ఆ నటనా ప్రావీణ్యత తన విధి నిర్వహణలోనూ ప్రదర్శిస్తున్నారాయన.

మొన్న రంజాన్ పండుగ సమయంలో కౌన్సిల్‌లోని ఐదుగురు ముస్లిం కౌన్సిలర్లకు తలా పదివేల లెక్కన అడ్వాన్సుగా ఇవ్వజూపాడు. అందులో ఇద్దరు సిపిఎం సభ్యులు, ఓ తెలుగుదేశం కౌన్సిలర్ ఆయన ఆఫర్‌ను రిజక్ట్ చేశారు; కాంగ్రెస్‌కు చెందిన సల్మాబషీర్, షఫీ మాత్రం దొరికిందే సందని ఆబగా అందుకున్నారు.

కౌన్సిలర్ అంటే ప్రజాప్రతినిధే తప్ప - ప్రభుత్వ ఉద్యోగి కాదు. వారికి వచ్చేది గౌరవవేతనమే తప్ప - నెలజీతం కాదు. పండగ అడ్వాన్సులు తీసుకొనే అవకాశం ఉద్యోగులకు వుంటుంది కాని - కౌన్సిలర్లకు, లేదు. ఇది తెలిసీ వారికి ఆ డబ్బు ముట్టచెప్పడం కమిషనర్ గారు చేసిన నేరం. ఆ ఇవ్వడంలో కూడా చాలా తొందరపాటు తనం ప్రదర్శించాడు. కౌన్సిలర్ల నుంచి దరఖాస్తు స్వీకరించి, దానిపై ఎండార్స్‌మెంట్ చేసి, క్రింది ఉద్యోగుల చేత అప్పటికప్పుడు నగదు తెప్పించి, పంచిపెట్టాడు. కొన్ని లర్లకు ఇట్లా డబ్బు పందారం చేయడం చట్టానికి వ్యతిరేకమని క్రింది సిబ్బంది చెప్పినా విన్పించుకోలేదట. ఆయనపై ఆ మేరకు ఛార్జ్ నుంచే, మరొక రూపంలోనే అంత పత్తిడి వచ్చినట్లుంది.

అయితే ఈవార్త పత్రికల్లో రాగానే హఠాత్తుగా ప్లేటు మార్చేశాడు. కాంగ్రెస్ కౌన్సిలర్లిద్దరూ సిబ్బందిపై దౌర్జన్యం చేసి

పండగ అడ్వాన్సు తీసుకొన్న కౌన్సిలర్లను, ఇచ్చిన అధికార్లను జైలుకు పంపండి!

డబ్బు పెరుక్కుపోయారు తప్ప, తాను మంజూరు చేయలేదని ఒక కట్టు కథ అల్లాడు. డ్రామా ఆర్టిస్టు కాబట్టి ఆ చెప్పడంలో ఎంతో అమాయకత్వం నటించాడు. ఈ అబద్ధంతో తన నేరం మాసిపోతుందని భ్రమపడినట్లున్నాడు పాపం!

వారు నిజంగా దౌర్జన్యంగా డబ్బు గుంజుకపోయివుంటే వారిపై బందిపోటు నేరంతో పోలీసుకు ఫిర్యాదు చేయవలసిన బాధ్యత కూడా కమిషనర్‌దే కదా?

కొరవ 6వ పేజీలో

క్రీడా చరిత్రలో మహోజ్వల ఘట్టం అద్భుత క్రీడా ప్రతిభకు పీట్టం

జాతీయ క్రీడారంగానికి నేడు పండుగ రోజు. అనునిత్యం సంచలన విజయాలతో, సరికొత్త రికార్డులు సృష్టిస్తూ పోటీపడే 10రోజుల ఉత్తేజిత క్రీడా సంరంభం!

ప్రపంచ ప్రమాణాలతో, అధునాతన హంగులు గల సౌకర్యాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన, హైద్రాబాద్ మరియు విశాఖపట్నం స్టేడియంలలో ఉత్కంఠ భరితంగా జరిగే క్రీడా పోటీలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వేలాది మంది పాల్గొంటున్నారు.

ఆనందోత్సాహాలతో హృదయాలను ఉప్పొంగించే వివిధ విభాగాల పోటీలతో సాగే మనోరంజకమైన ఈ క్రీడా పర్వాన్ని కన్నుల పండువగా చూసి ఆనందించేందుకు కదిలిరండి., తరలిరండి.. అద్భుత క్రీడా ప్రతిభకు మనసారా స్వాగతం పలికి ఆంధ్రప్రదేశ్ ఆత్మీయతను వేనోళ్ల చాటుదాం!

డి.డి.1లో ప్రత్యేకంగా ప్రారంభ ముగింపు క్రీడోత్సవాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. డి.డి. స్పోర్ట్స్‌లో ప్రతిరోజు జరిగే అన్ని క్రీడలను ఉదయం 9గం॥ల నుండి రాత్రి 10.30 గం॥ల వరకు ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.



ప్రారంభకులు

భారత రాష్ట్రపతి
భారతరత్న డా॥ ఎ.పి.జె.అబ్దుల్ కలాం

గౌరవ అతిథులు

మాన్యశ్రీ డా॥ సి. రంగరాజన్
గవర్నర్, ఆంధ్రప్రదేశ్

మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

మాన్యశ్రీ బిక్రమ్ వర్మ
కేంద్ర క్రీడలు & యువజన వ్యవహారాల శాఖామాత్యులు

శ్రీ సురేష్ కల్మాడి ఎం.పి
ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు

శ్రీ పి. రాములు
క్రీడలు, యువజన సర్వీసులు సినిమాటోగ్రఫీ
శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్



32వ జాతీయ క్రీడలు 2002

నేడే ప్రారంభం

సమయం: సా॥ 4.30 ని॥లకు
వేదిక: జి.యం.సి.బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియం, గచ్చిబౌలి, హైదరాబాద్.

32nd National Games 2002
Hyderabad Visakhapatnam
13-27 December



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వీరప్పన్ వీరంగాలు!

అడవి దొంగ వీరప్పన్ చెరలో 108రోజుల పాటు మ్రగ్గిన కర్ణాటక మాజీ మంత్రి, జనతాదళ్ నాయకుడు - నాగప్ప దుర్మరణం పాలైనాడు. వీరప్పన్ కోరిక ప్రకారం తమిళ తీవ్రవాది కళత్తూరు మణిని దూతగా పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగిపోయింది. హంతకులెవరో తెలియదు కాని - నాగప్పను అతి దగ్గర నుంచి, ఒకే ఒక బుల్లెట్‌తో హతమార్చారు. ఈ పాపం తనది కాదని; తనను వేటాడడానికి అడవుల్లోకి వచ్చిన తమిళనాడు ఎస్‌టిఎఫ్ జవాన్లు ఆ దారుణానికి పడిగట్టారని వీరప్పన్ చెప్తున్నాడు. అయితే ఆ మాట నమ్మశక్యంగా లేదు.

నాగప్ప బందీగా చిక్కిన ప్పటి నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు రెండూ వీరప్పన్ కోసం వేటాడడం మానిపోయి. ఎస్‌టిఎఫ్ దళాలు బ్యారక్స్‌లు వదలి బయటకు వెళ్లలేదు. ఒకవేళ వెళ్లినా - వారు ఒకరిద్దరుగా అడవులలో సంచరించడం దుర్లభం. పాతిక ముప్పయ్ మంది ఒక బృందంగా ఏర్పడ మాత్రమే కదలుతారు వారు. వారికి వీరప్పన్ తారసప డడమే జరిగి వుంటే మూకుమ్మడిగా విరుచుకపడాలి. అదే జరిగి వుంటే నాగప్ప తోపాటుగా మరికొందరు వీరప్పన్ అనుచరులూ హతం కావాలి; కనీసం ఎదురు కాల్పులైనా జరగాలి. హడావుడిలో, ఆత్మరక్షణలో మెషీన్‌గన్లు పేల్చినప్పుడు బుల్లెట్లు వందల సంఖ్యలో వర్షం వలె పడతాయి; శరీరాన్ని తూట్లు పొడుస్తాయి. అంతే తప్ప కేవలం ఒకే ఒక బుల్లెట్ వచ్చి, గుండెకు తగలదు. పైగా ఎదురు కాల్పులు కంటి చూపు అనే దూరం నుంచి జరుగుతాయి తప్ప, గుండెకు తుపాకి అనించే సమీపానికి పచ్చి, కాల్పులు జరపలేరు. అంత దగ్గరకి రావడం జరిగితే నాగప్పను ఖతం చేయవలసిన అగత్యం పోలీసుకెందుకేర్పడుతుంది? దాని వల్ల వారికేమి లాభం? వీరప్పన్ తలకు ఆనాటికి కోటి రూపాయల వెల వుంది; ఇప్పుడైతే రెండు కోట్లు. తాను పట్టుకున్న బందీలను ఒకచోట దాచి, తాను వేరొక చోట తిరిగే అలవాటు వీరప్పన్‌కు లేదు. బందీల చేతిని, తన చేతితో పట్టుకొని వెంట త్రిప్పుకోవడం రివాజు. నాగప్ప విషయంలోనూ అంతే. వీరప్పన్ శిబిరంలోకి దూసుకపోగలిగితే పోలీసులు ముందుగా వీరప్పన్‌ను మట్టుబెడతారు తప్ప నాగప్పను చంపి, ఆ శవాన్ని అక్కడే వదలి వెళుదురుగుతారా? వీరప్పన్‌ను ఖతం చేస్తే వారికి సజీవంగా నాగప్ప దొరుకుతుంది; నాగప్పను చంపితే కాల్పు ప్రభుత్వానికి, ఖాల్పు ప్రజలకు కూడా సంజాయిషీ ఇచ్చుకోవలసి వస్తుంది.

ఏ కోణం నుంచి చూసినా నాగప్ప హత్య పోలీసుల పాపం అనుకోవడానికి ఆధారాలు కన్పించడం లేదు. ఇది ఖచ్చితంగా వీరప్పన్ దుష్కృత్యమే. ఆ నేరం తమిళనాడు పోలీసుపై నెట్టి; తమిళులు, కన్నడిగుల మధ్య విభేదాలు పెంచడానికి ప్రయత్నిస్తున్నాడు వీరప్పన్.

అయితే ఎందర్ని బందీలుగా పట్టుకొన్నా, ఎందర్ని దారుణంగా చంపినా వీరప్పన్‌ను ఏమీ చేయలేక పోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తలవంపులుగా మారిన విషయం మాత్రం నిజం. వేల సంఖ్యలో పోలీసు, సైనిక బలగం వాడి, కోట్లాది రూపాయల వ్యయం చేసి కూడా వీరప్పన్‌ను పట్టుకోలేక పోవడం సిగ్గుచేటు. అతడు ఏదో ఒక నేరం చేసినప్పుడు మాత్రం హడావుడి, సందడి సృష్టించడం; ఆ సంఘటన జనం మర్చిపోగానే తామూ విశ్రాంతి తీసుకోవడం పోలీసు యంత్రాంగానికి అలవాటైపోయింది. 18వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి వున్న దట్టమైన అడవులలో; చెట్ల పుట్టల చాటున సంచరించే వీరప్పన్‌ను పట్టుకోవడం - గడ్డివామిలో దాగి వున్న సూదిని వెతకడం వంటి ప్రయాస అనడం నిజమే! కాని, దేనికైనా ఒక హద్దు, పరిమితి వుండాలి కదా? రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమర్థతను సవాల్ చేస్తూ, ఒక అడవి దొంగ ఏళ్లతరబడి పిచ్చులవిడిగా నేరాలకు పాల్పడుతుంటే ఏమీ చేయలేక పోవడం పరువు తక్కువే కాదు - ప్రమాదకరం కూడా!

జమీన్‌రైతు

అందులోనూ వీరప్పన్ ఇది వరకటి వలె పట్టి గంధపు చెక్కల స్మగ్లర్ కాదు. అతడికిప్పుడు తమిళ వేర్పాటువాదులతో మమేకత ఏర్పడి వుంది. వారి ప్రేరణతో, వారి శిక్షణతో తమిళులు, కన్నడిగుల మధ్య చిచ్చు పెట్టడానికి కుట్రలు పన్నుతున్నాడు. రెండు రాష్ట్రాల మధ్య శత్రుత్వం పెంచడానికి చూస్తున్నాడు. ఇది దేశ సమగ్రతకే ముప్పు తెచ్చే విషయం. పరిస్థితి అంత దూరం చేయిదాటక ముందే వీరప్పన్ అంతం చూడడం అవసరం.

ఇంత కాలం వింప్పన్ తప్పించుక తిరగగల్గడానికి - తమిళనాడు, కర్ణాటక పోలీసుల మధ్య సమన్వయ లోపమే కారణమని ఒక వాదన వుంది. ఇది నిజం కూడా కావచ్చు. పోలీసుల మధ్య వుండే వృత్తిపర పోటీని, అసూయను అత్యంత తెలివిగా వాడుకొని అందర్నీ బురిడీ కొట్టిస్తున్నాడు వీరప్పన్. రెండు రాష్ట్రాల మధ్య రాజకీయపరమైన ఏకీభావం లేకపోవడం కూడా అతడికి అలుసుగా మారింది.

ఇప్పుడు కూడా నాగప్ప హత్య విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, కర్ణాటక హోంమంత్రి భార్గవ మధ్య ఆరోపణల సమరం సాగుస్తున్నది! ఒకరిమీద ఒకరు నిందలు వేసుకొంటూ ఉద్రిక్తతలు పెంచుతున్నారు. దాని వల్ల ఉభయ రాష్ట్రాల మధ్య శత్రుత్వ భావాలు పెరుగుతున్నాయి. ఉభయ ప్రభుత్వాలు ఈ లోపాన్ని గుర్తించి, వీరప్పన్ ఏ కలుగులో దాగి వున్నా పట్టి, అంతం చూసే వరకు పూర్తి సమన్వయంతో, సహకార స్ఫూర్తితో, పట్టుదలతో పని చేయడం అవసరం. ఈ విషయంలో ఇంక ఏ మాత్రం అలస్యం జరిగినా, అలసత్వం చూపినా ప్రజలు క్షమించరు. ఎల్‌టిటిఇ ప్రభాకరన్, ఆఫ్ఘనిస్తాన్ బిన్‌లాడెన్‌లతో వీరప్పన్‌ను పోల్చి తమ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకొనే అవివేక ప్రయత్నాలను రెండు రాష్ట్రాల నేతలూ మానుకోవాలి.



12-12-1952

పేజీలు:12 వెల:0-2-0

శ్రీరాములుగారు ఉపవాసం విరమించాలి

ఆంధ్రరాష్ట్ర సాధనకు శ్రీపొట్టి శ్రీరాములుగారు ప్రారంభించిన నిరాహారదీక్ష ఈ రోజుతో 55 రోజులు నిండుతాయి. ఆయన ఆరోగ్యం తీవ్రమైన ఆందోళనకరంగా పరిణమించింది.

ఆంధ్రదేశంలో ఒక్క వర్గం తప్ప- అదీ ఆయనను వుపవాస దీక్షకు ప్రేరేపించిన ప్రకాశంగారి వర్గం తప్ప - తక్కిన అన్నిపార్టీలు, అందరు నాయకులు శ్రీరాములుగారి వుపవాసవ్రతం విరమించవలసినదిగా విజ్ఞప్తులు చేశారు. ప్రార్థిస్తున్నారు.

రాజకీయ సమస్యల పరిష్కారానికి ప్రాయోపవేశాల ద్వారా నిర్బంధంగా ఒక నిర్ణయాన్ని తీసుకరా ప్రయత్నించడం ప్రజాస్వామ్యంలో అంత సబబైన పనిగాదు. శాసనసభలు, ప్రజాప్రతినిధులు వున్నపుడు వారి ద్వారాగాని మరొక విధంగాగాని ఒత్తిడి తీసుకరావడం న్యాయం. శ్రీ శ్రీరాములుగారు స్వామి సీతారాం ప్రాయోపవేశాన్ని వ్యతిరేకించేవాడు. అలాంటి వ్యక్తి ఒక్కసారి ఈ నిర్ణయాన్ని ఎట్లా తీసుకున్నాడో మాకు ఆశ్చర్యంగా వుంది. ఏది ఎట్లయినా శ్రీరాములుగారి ఈ కఠోరదీక్ష ప్రజలను, నాయకులను గూడా నిద్రలేపింది. అందరూ రాష్ట్ర నిర్మాణం పట్ల తగిన వత్తిడి తీసుకొని వచ్చారు. దాని పర్యవసానమే, హృదయం దాచుకోకుండా, నెహ్రూజీ తన అభిప్రాయాన్ని విస్పష్టంగా ప్రకటించడం జరిగింది. వివాదరహిత ప్రాంతాలతో తక్షణం ఆంధ్ర రాష్ట్రాన్నేర్పరచుటకు తాము సిద్ధంగా వున్నానని భారత ప్రధాని ప్రకటించారు.

- *జమీన్‌రైతు సంపాదకీయం నుంచి..*

50 ఏళ్ల క్రితం

176 ఏళ్ల బాలుడు

ప్రపంచంలో కంతా వయసు ఎక్కువ వున్న వ్యక్తి పఠాన్‌కోటలో వున్నాడు. బాబానారాయణ్‌సింగ్‌కు ఇప్పుడు 176సంవత్సరాల వయస్సు. ఇక ఒక పాతిక శతాబ్దమైనా జీవించగలనని అతని ఆశ.

నారాయణ్‌సింగ్ 1776లో, డేరానానా బాబక్ అనేచోట జన్మించాడట. ఒక శతాబ్దం నుండి పఠాన్‌కోటలో నివసిస్తున్నాడట.

నారాయణ్‌సింగ్‌కు నూరు సంవ

తరువ 10వ పేజీలో

జనవాణి

బిడ్డలకు `శ్రీరాములు' పేరు పెట్టారా?

ఎవరైనా తమ బిడ్డలకు పేర్లు పెట్టేటప్పుడు తమ ఇష్టదైవాలు, పూర్వీకులు లేకుంటే ఇతర మహనీయుల పేర్లు పెట్టుకోవడం మన సంప్రదాయం. స్వాతంత్ర పోరాట కాలంలో ఎందరో తమ బిడ్డలకు గాంధీ, సుభాష్ చంద్ర బోసు, తిలక్, జయప్రకాష్, సరోజిని, వివేకానంద వంటి పేర్లు పెట్టుకొన్నారు. ఈ యాభై ఏళ్లలో సాయిబాబా పేరు పెట్టుకొన్న ఎందరినో చూస్తున్నాం. ఇప్పుడు నెల్లూరుజిల్లా పేరును పొట్టిశ్రీరాములు జిల్లాగా మార్చాలని గోలచేసే `శ్రీరాములుగారి భక్తులు' గాని వారికి వత్తాసు పలికే రాజకీయ నాయకులు గాని గత 50సంవత్సరాలలో తమ బిడ్డల కెవరైనా పొట్టి శ్రీరాములు అని పేరుపెట్టారా? భరతుడి తర్వాత ఎందరో రాజులు ఈ దేశాన్ని పరిపాలించినా రామభూమి, బుద్ధిస్తాన్ కాలేదు. దేశం కోసం తన జీవితాన్నే అర్పించుకొన్నా గాంధీస్తాన్ కాలేదు. తమపేర్లు అమ్ములో చూసుకోవాలనే వుబలాటంతో కొందరు, వారి వెంట వుంచే ఓట్లు రాలతాయనే ఆశతో వుండే రాజకీయనాయకులను తప్ప ఇంకెవరికి పట్టని ఈ గోల శ్రీరాములు గారిని గౌరవించటానికి కానేకాదనాలి.

నెల్లూరు వి. సోదంతరామిరెడ్డి

వాజ్‌పేయి రెండునాల్కల ధోరణి

భారతీయ జనతాపార్టీలో ప్రధాని వాజ్‌పేయిని పెద్దమనిషిగా భావిస్తుండే వారు. గుజరాత్‌లో మోడీ ప్రభుత్వం నరమేధానికి పాల్పడి ఓ వర్గం ప్రజలను తెగనరకడానికి మద్దతు ఇచ్చినప్పుడు, అక్కడి సంఘటనలకు తాను తలవంచుకొంటున్నానని వాజ్‌పేయి చెప్పారు. ఎన్నికల సభల్లో మాత్రం మోడీ వ్యవహరించిన తీరుబాగుందని, ఆయన తరపున లాయర్‌గా వాదించను వచ్చానని మాట్లాడి తన స్థాయిని తానే దిగజార్చుకొన్నారు. గుజరాత్ ఎన్నికల సభల్లో స్వర్గీయ ఇందిరాగాంధీపై ఉప ప్రధాని అద్వాని అవాకులు, చవాకులు పేలారు. యుద్ధాల్లో పాకిస్తాన్‌కు తగిన బుద్ధిచెప్పిన వీర వనిత, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహిమాన్వితురాలిని గూర్చి మాట్లాడే అర్హత మతరక్కసుల కెక్కడుంది? దేశ ప్రజలకు కావాల్సింది అయోధ్యలో రామాలయం కాదు. దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించే ప్రభుత్వం. ఆ సత్తా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి లేదని ఎప్పుడో వెల్లడై పోయింది.

గంగవరం జి. రామకృష్ణ ప్రసాద్

సర్వం అవినీతిమయం

రాష్ట్రంలో జరిగిన 3600 కోట్ల రూపాయల పనికి ఆహారపథకంలో 30 శాతం మేర అవినీతి జరిగిందని బ్రిటిష్ సంస్థ జరిపిన అధ్యయనంలో బయటపడింది. ఎంపిక చేసుకొన్న ప్రాంతాల్లో విచారణ జరిపితే ఇంత అవినీతి బయటపడింది. ప్రతిపనిని క్షుణ్ణంగా పరిశీలించివుంటే ఇంకెంత అవినీతి బయటపడేదో? రాష్ట్రంలో పరిపాలనా

తరువ 10వ పేజీలో

అక్షరాలు ... నిజమే!

ఆర్టీసిలో `స్పేర్స్' దొంగలు

నెల్లూరు ఆర్టీసిలోని రెండు గ్యారేజీల నుంచి పెద్ద ఎత్తున విలువైన బస్సుల స్పేర్ పార్ట్స్ అక్రమంగా తరలిపోతున్నాయి. దీనిమూలంగా రెండు ఆర్టీసి డిపోలకు లక్షలాది రూపాయలు నష్టమొస్తోంది. ఆర్టీసి బస్టాండ్ పక్కనే వున్న గ్యారేజిలో ఒకటి, రెండు డిపోలకు సంబంధించిన బస్సులకు ప్రతినిత్యం

ఇప్పటికెంత పోయిందో?

చిన్నతిపేర్లు చేసి, ఇంజినాయిల్ మార్చి, గ్రీసు పెట్టి, లైటింగ్ చెక్‌చేసి, చివరలో వాటర్ సర్వీసింగ్ చేసి బయటకు పంపాలి. ఇక్కడ పనిచేసే మెకానిక్కులు, సూపర్‌వైజర్లు, స్టోర్స్, సెక్యూరిటీ సిబ్బంది ఎకమై ప్రతి బస్సుకు ఎదో ఒక రిపేరు పేరిట స్పేర్ పార్ట్స్ వాడినట్లు రికార్డుల్లో వ్రాసి, వీటిని బస్సులకు వేయకుండానే బయటకు తరలిస్తున్నారు. చాలారోజులుగా ఈ తంతు జరుగుతున్నా దీంట్లో ముఖ్యుల హస్తం వుండడంతో బయట పడలేదు. అయితే ఇటీవల కొత్తగా చేరిన సెక్యూరిటీ గార్డు ఈ దొంగతనాన్ని పట్టుకున్నాడు. బస్సులను శుభ్రపరిచే వ్యక్తి ఒకరు 25 కేజీల ప్లేట్లు బయటకు తరలిస్తుండగా పట్టుకొన్నారు. ఈ సంఘటనతో మేలుకున్న అధికారులు దర్యాప్తు మొదలు పెట్టగా గ్యారేజ్‌చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని గోడల కింద పలు స్పేర్‌పార్ట్స్ దొరికాయి. కొందరు మెకానిక్కులు ప్రతినిత్యం గోడ అవతల తమకు సంబంధించిన వ్యక్తులను పెట్టి కొత్త స్పేర్ పార్ట్స్‌దాటిస్తున్నారు. ఆర్టీసి వద్ద కాంట్రాక్ట్ సర్వీసులో వున్న బస్సులతోపాటు, పలు రూట్లలో నడుస్తున్న ప్రైవేటు బస్సులకు ఈ స్పేర్ పార్ట్స్ వాడుతున్నట్లు తెలిసింది. ఆర్టీసి రీజియన్ ఆఫీసులో పలువురు ఉన్నతాధికార్లు పనిచేస్తున్నా వారు కార్లలో రావడం తిరిగి వెళ్లిపోవడం మినహా బస్టాండ్‌తో పాటు, గ్యారేజ్ స్థితిగతులు పరిశీలించే తీరిక లేకపోవడంతో ఇక్కడి పరిస్థితులు అదుపు తప్పాయి.

కూల్ `డ్రింక్' షాపులు

వీధికొక బ్రాందీషాపు, నాలుగు వీధులకొక బారు చాలదన్నట్లు నెల్లూరులో పలు ప్రాంతాల్లోని కూల్‌డ్రింక్ షాపుల్లో మద్యం బాహాటంగా విక్రయిస్తున్నారు. మందుబాబులు వీధుల్లో నిలబడి కూల్‌డ్రింక్ తాగినట్లు మద్యం సేవించి దారినపోయే మహిళలు, విద్యా

వీధుల్లో `మందు' రాయుళ్లు

ర్థినులపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నా ఇటు లా అండ్ ఆర్డర్, అటు ఎక్సైజ్ పోలీసులుగాని పట్టించుకోవడంలేదు. కూల్‌డ్రింక్ షాపులవద్ద మామూళ్లు తీసుకొని ఈ అక్రమ వ్యవహారాన్ని మరింత ప్రోత్సహిస్తున్నారు. మూలాపేటలోని పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్‌లోని కూల్‌డ్రింక్ షాపులో బహిరంగంగా మద్యం అమ్ముతున్నారు. గతంలో ఈ షాపువద్ద రెండుసార్లు కత్తిపోటు సంఘటనలు, ఒక హత్య జరిగింది. పదిగంటలు దాటాక ప్రతినిత్యం ఈ సెంటర్‌లో మందుబాబుల సందడే సందడి. కుక్కలగుంట, మన్సూర్‌నగర్, జనార్దనరెడ్డి కాలనీ, కిసాన్‌నగర్, పాదలకూరు రోడ్డులోని పలు కూల్‌డ్రింక్ షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇరుగాళమ్మగుడి, రంగనాయకులపేట సెంటర్, వెంకటేశ్వరపురంలతోపాటు నెల్లూరుకు కూతవేటు దూరంలోని బొమ్మవాడరేవు వద్దకూడా ఈ భాగోతం జరుగుతూనే వుంది. వళ్లు తెలియకుండా తాగి ఆర్టీసి, ఆత్మకూరుబస్టాండ్ వద్ద మందుబాబులు చేసే అసభ్య విన్యాసాలు మహిళలు చూడలేక పోతున్నారు. నాలుగు రోజుల కిందట రాజరాజేశ్వరి గుడివద్ద ఓ వ్యక్తి మద్యం సేవించి దారినపోతున్న మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆ ప్రాంతవాసులు అతనికి దేహశుద్ధి చేశారు. మన్సూర్‌నగర్

తొరవ 11వ పేజీలో



న్యాయవాదుల సభ్యత్వ నమోదు సమావేశం

నెల్లూరు పట్టణ తెలుగుదేశం పార్టీ న్యాయవాదుల సభ్యత్వ నమోదు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, వేదికపై అనురాధ, ఎల్లసిరి, సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

మిల్లర్లలో `బియ్యం' చిచ్చు

నెల్లూరు రైసు మిల్లర్స్ అసోసియేషన్ల మధ్య కాకుటూరులో ఎఫ్‌సిఐ గోడౌన్లలో దొరికిన పనికి ఆహారపథకం బియ్యం చిచ్చురగిల్చాయి. గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని మీరంటే మీరు బయటపెట్టారని అసోసియేషన్ నాయకులు తారాస్థాయిలో గొడవలకు దిగినట్లు తెలిసింది. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలో ది నెల్లూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, నెల్లూరు డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ది నెల్లూరు డిస్ట్రిక్ట్ రైసు మిల్లర్స్ అసోసియేషన్ ఆఫీసులున్నాయి. మొదటి అసోసియేషన్‌కు రఘునాథరెడ్డి అధ్యక్షుడు.మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి గౌరవాధ్యక్షుడు. ఈ అసోసియేషన్‌లో రెడ్డి కులస్తుల సభ్యత్వ మెక్కువ. రెండవ అసోసియేషన్‌కు కె.రవీంద్రనాయుడు అధ్యక్షుడు. ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి గౌరవాధ్యక్షుడు. కమ్మ కులస్తులకు ఈ అసోసియేషన్‌లో ప్రాతినిధ్యం ఎక్కువ. మూడవ అసోసియేషన్‌కు వైశ్యకులస్తుడు ఎస్. కోటేశ్వరరావు అధ్యక్షుడు ; ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి గౌరవాధ్యక్షుడు. గతంలో ఒకే అసోసియేషన్ వున్నా తర్వాత చిన్న గొడవల మూలంగాకుల ప్రాతిపదికన మూడుగా చీలిపోయాయి. ఒకరంటే ఒకరికి పడక పోవడంవల్లే సేల్స్‌టాక్స్, కమర్షియల్ టాక్స్, విజిలెన్స్ శాఖకు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంవల్ల జాక్‌పాట్ లారీలు, పనికి ఆహార పథకం లారీల విషయాలు బయటపడ్డాయి. కేరళకు పంపే బియ్యం వ్యాగన్లకు కమర్షియల్ టాక్స్ కట్టని వ్యవహారం దీనిమూలంగా బయటపడింది. అయితే పనికి ఆహార పథకం బియ్యాన్ని ఎక్కువగా తెలుగుదేశం పార్టీ బ్యాక్‌గ్రౌండ్ వున్న రెండు రైసు మిల్లర్ల నాయకులే ఎక్కువ ఆడించి సొమ్ము చేసుకోవడంతో, మరో సంఘం వారికి మండి ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి సమాచారం అందించడంతో ఆయన గోడౌన్లలో దాగిన అవినీతి గుట్టు రట్టు చేశారు. ఈ అసోసియేషన్ పై సమాచార మంత్రి చంద్రమోహన్‌రెడ్డికి మిగతా రెండు సంఘాల నాయకులు కలసి

నెల్లూరు సంగతులు

ఫిర్యాదు చేశారట. అసోసియేషన్ల మధ్య బియ్యం రగిల్చిన మంటలు ఇంకెన్ని అవినీతి వ్యవహారాలను బయట వేస్తాయన్నది కొంత కాలం వేచి వుంటేగాని తెలియదు.

బాలికల హాస్టల్‌లో సౌకర్యాలు కరవు

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద వున్న తిక్కవరపు మోనమ్మ ప్రభుత్వ బాలికల వసతిగృహంలో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ నేతృత్వంలో నడిచేహాస్టల్‌లో ఎనిమిది వందలమంది విద్యార్థినులున్నారు. విద్యార్థినుల సంఖ్యకు తగినట్లుగా బాత్‌రూమ్స్, లెట్రిన్స్ లేవు. హాస్టల్‌లో వండుతున్న అన్నంలో ప్రతిరోజూ పురుగులు కనిపిస్తున్నాయి. మార్కెట్‌లో ఏరకం కూరగాయలు తక్కువధరకు అమ్ముతున్నారో విచారించి, వాటిలో చెడిపోయిన వాటిని కొని కూరలు వండుతున్నారట. విద్యార్థినులు వుండే గదుల్లోకి పగలు, రాత్రి కుక్కలు వెళ్తుండడంతో వస్తువులకు భద్రత లేకుండా పోయింది. ఇక్కడ పనిచేసే వాచ్‌మెన్‌కు 70ఏళ్లు. ప్రక్కనే కూరగాయల మార్కెట్ వుండడంతో ఆకతాయిలు అప్పుడప్పుడు హాస్టల్‌లో ప్రవేశించి గందరగోళం చేస్తున్నా ఈ విషయాన్ని వార్డన్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదట. హాస్టల్‌లో పరిశుభ్రమైన పరిస్థితులు కరువవ్వడంతో పలువురు విద్యార్థినులు అంటురోగాలతో సతమత మవుతున్నారు. జిల్లా కలెక్టర్ తీరిక చేసుకొని ఒకసారి హాస్టల్‌ను సందర్శించి పరిస్థితులు మెరుగం పర్చేందుకు ప్రయత్నించాల్సివుంది.

ఆందోళనతో ఖడ్గం హాస్‌ఫుల్!

గతనెల చివరి వారంలో విడుదలై అంతంత మాత్రంగా వుండిన 'ఖడ్గం' చిత్రం కలెక్షన్లు ముస్లిం, బిజెపి యువ మోర్చాల పోటా పోటీల ఉద్యమాల మూలంగా ఊపందుకొన్నాయి. సుంకర మధుమురళి, కృష్ణవంశి దర్శకత్వంలో తీసిన ఖడ్గం చిత్రానికి ఉత్తేజ్ మాటలు వ్రాశాడు. ఈ మాటలే ముస్లిం సోదరుల మనసు గాయపర్చాయి. ఈ విషయమై కావలి ముస్లిం నాయకులు మొదట స్పందించి తమ బాధను కావలి ఆర్డీఓ, డిఎస్పీ దృష్టికి తీసుకొళ్లారు. ఆదివారం పార్టీల కతీతంగా నెల్లూరులో ముస్లిం నేతలు సినిమాను చూసి ఆగ్రహోదగ్రులయ్యారు. సోమవారం నెల్లూరులో ఈ సినిమా ప్రదర్శిస్తున్న నర్తకి థియేటర్ వద్దకు వెళ్లి నిరసన ప్రదర్శించి, సినిమా ప్రదర్శన ఆపేయాలని ప్రయత్నించిన దశలో పోలీసులు రంగప్రవేశంచేసి ముస్లిం నేతలు, డిస్ట్రిబ్యూటర్, సినిమా హాలు యజమానితో చర్చలు జరిపారు. వారు సానుకూలంగా స్పందించడంతో గొడవ సద్దుమణిగింది. సోమవారం రాత్రి డిజిపి రాములు సినిమాలోని ఐదు అభ్యంతరకర సన్నివేశాలు తొలగిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మంగళవారం ఈ సన్నివేశాలను కట్ చేయకుండా ప్రదర్శించాలని బిజెపి యువ మోర్చా పట్టణంలో ప్రదర్శన జరిపి సినిమా హాల్ ముందు బైఠాయించింది. బుధవారం గాంధీబొమ్మ వద్ద రాస్తారోకో కూడా చేశారు. ఈ గొడవ మూలంగా మంచి ప్రచారం లభించడంతో ఈ సినిమాలో ఏముందో అన్న ఆతృత ప్రేక్షకుల్లో ఎక్కువై మంగళవారం నుంచి థియేటర్ ముందు బారులు తీరుతున్నారు.

దుస్థితిలో బైపాస్ రోడ్డు

నెల్లూరు బైపాసు రోడ్డు పరిస్థితి నానాటికి అధ్వాన్నంగా తయారవుతూంది. ప్రతిరోజూ వేలాది వాహనాలు తిరిగే బైపాస్‌రోడ్డు అతిగత పట్టించు

తొరవ 11వ పేజీలో

50% వరకు తగ్గింపు

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భంగా

బిగ్ ఆఫర్

దొను... బిగ్ ఆఫర్ అంటే అసలైన తగ్గింపు ధరలకు అర్థం

ఒక సరికొత్త షాపింగ్ అనుభవం కొరకు విచ్చేయండి.

- ఎక్స్‌క్లూజివ్ డిజైన్ పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, పర్కు శారీస్
- కాటన్, వ్యాండిలూమ్, సింథటిక్ చీరలు
- సూటింగ్స్ - షర్టింగ్స్ రెడీమేడ్స్ - టిక్స్‌వేర్
- చుడిదార్స్ పంజాబి డ్రెస్సెస్, గార్డ్రాపోకీలు,
- డ్రస్ మెటీరియల్స్

మెగా గ్రాండ్ టెక్స్‌టైల్ షోరూం

చందన బ్రదర్స్

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్

జి.టి. రోడ్, ఫోన్: 323420

నెల్లూరు

ALL BANK CARDS ACCEPTED

గుట్కా కేంద్రంగా రాపూరు

రాపూరులో అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడొకరు లక్షలాది రూపాయల విలువ చేసే మానిక్‌చంద్ గుట్కాలను ఒక గోడౌన్‌లో నిల్వచేసి ఇక్కడ నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాడు. రాష్ట్రప్రభుత్వం గుట్కాలను నిషేధించి ఏడాదికి

గోడౌన్‌లో పెద్ద ఎత్తున నిల్వలు

పైగా అయ్యింది. ఒక తెలుగుదేశం నాయకుడు బెంగుళూరు ప్రాంతం నుంచి ప్రతి నెలా లక్షలాది రూపాయల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు తెప్పించి ఇక్కడ నుంచి వెంకటగిరి, కలువాయి, డక్కిలి, గూడూరు మండలాల్లోని పాపుల్లో యదేచ్ఛగా విక్రయిస్తున్నాడు. గుట్కా నిషేధించే సమయంలో ఈ నాయకుడు పొదలకూరులో ఒక వ్యాపార సంస్థ నిర్వహించేవాడు. నిషేధించాక బెంగుళూరు హోసిల్ ఫ్యాక్టరీల వద్ద ప్యాకెట్‌ను 50పైసల చొప్పున కొనుగోలు చేస్తున్నాడు. చిన్నా పెద్ద వ్యాపారులకు దీన్ని 1.50కు అమ్ముతున్నాడు. వారు 2.50 రూపాయలకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. లక్ష రూపాయలకు లోడు కొంటే నాలుగు లక్షల ఆదాయం వస్తుండడంతో గోడౌన్‌లో నిల్వలు పెంచేస్తున్నాడు. పోలీసులుగానీ, వాణిజ్య పన్నుల శాఖాధికారులుగానీ ఈ గోడౌన్ వైపు వెళ్లే ధైర్యం చేయడంలేదు. ఇలా అయితే ఎలా?

గూడూరు లాడ్జీలలో ఆగని హత్యలు!

గూడూరు లాడ్జీలలో హత్యలు నిత్యకృత్యమై పోయాయి. ఆదివారం రాత్రి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపం

తరువ 12 పేజీలో

గూడూరులో చైన్ బ్యాచ్‌లు

గూడూరులో ఇటీవల కాలంలో మనీ సర్కులేషన్ స్కీములు విజృంభించాయి. ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ అయిన వ్యక్తులు, వ్యాపారస్తులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు రకరకాల ఆశలు కల్పిస్తూ వికాన్ నెట్ వర్క్, ఎఫ్‌ఐసి, మ్యాగీ, సూర్యోదయ పేరిట కంపెనీలు తమ వ్యాపారాన్ని ప్రారంభించాయి. ఇప్పటికే రెండువేల మందికి

పోలీసుల చేతులు తడిపారు

పైగా సభ్యులు చేరడంతో లక్షలాది రూపాయలు ఈ కంపెనీలు వెనకేసుకొన్నాయి. రైల్వే, టెలికాం ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ భార్యల పేరిట ఈ వ్యాపారంలో దిగి తమ ఉద్యోగాలకు సెలవులుపెట్టి సభ్యులను చేర్పించడంలో బిజీగా వున్నారు. వికాన్ వారు తమది చైన్‌లింక్ స్కీమ్ కాదంటూనే సభ్యుల మధ్య లింక్ పెంచేస్తున్నారు. మాగ్నెటిక్ థెరపీ పరుపు, డైనింగ్‌టేబుల్ సెట్, వాటర్‌బెడ్ ఇస్తామని ఆశలు రేపుతున్నారు. పోలీసు అధికారుల చేయి కూడా తడపడం మూలంగా గూడూరులో వీళ్లను నిరోధించే వారు లేకుండా పోయారు. గ్రీన్‌గ్లోరీ చైన్‌లింక్ స్కీమ్ నెల్లూరు ప్రజల నెత్తిన శఠగోపం పెట్టిన విషయాన్ని గూడూరీయులు మననం చేసుకొంటే ఈ స్కీముల మాయలో పడరు.

రైతు ద్రోహులకు దండన అవసరం

కర్తీ ఎరువుల ద్వారా జిల్లా రైతాంగాన్ని నట్టేట ముంచిన ద్రోహులను కఠినతరమైన సెక్షన్లతో కేసులు పెట్టి శిక్షించాలని జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, డిసిసి నేత సివి శేషారెడ్డి జిల్లా అధికారులను కోరారు. జిల్లాలో తెలుగు నేతల ప్రమేయంతో జరిగిన కుంభకోణాలను నిరసిస్తూ శనివారం ముత్తుకూరు మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ కర్తీ ఎరువుల కుంభకోణం బాధ్యులపై 420కేసు పెట్టడం దారు

తరువ 12వ పేజీలో



గొలగమూడిలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో గృత్య ప్రదర్శన చేసిన అపూర్వ, అనన్య సాయిమహతిలతో హైకోర్టు జడ్జి జస్టిస్ ఇధర్రావు

కంభం కోటలో చంద్రోదయం

తన ఏడాది మంత్రిత్వంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఆదివారం ఒక శుభదినం. ఆయన జీవితంలో మరచిపోలేని మధురఘట్టం. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుడిపై మొదటిసారిగా కాలు మోపిన సమయంలో ఎంత పరమానందభరితుడై ఉంటాడో, ఉదయగిరిలో అడుగుపెట్టినప్పుడు మంత్రి చంద్రమోహన్‌రెడ్డి కూడా అంతే సంబరపడి ఉంటాడు. ఏడాది కాలంగా తన పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు తమ ప్రాంతాలలో ఆయన పర్యటనను నిషేధించిన నేపథ్యంలో, మంత్రిని అసమ్మతి కూటమిలోని ఉదయగిరి ఎమ్మెల్యే కుంభం విజయరామిరెడ్డి ఘనంగా స్వాగతించి, బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశాడు. ఏడాది కాలంలో మంత్రి జిల్లాకు ఏం చేశాడో తెలియదు కానీ, కష్టపడి ఉదయగిరిలో కాలు మోపి అసమ్మతి కూటమిలో చిచ్చుపెట్టాడు. చంద్రమోహన్‌రెడ్డి - విజయరామిరెడ్డి మధ్య ఈ సయోధ్యకు వై.టి.నాయుడు సంధానకర్తగా వ్యవహరించాడని వినికిడి.

గుప్త నిధులకోసం అక్రమ త్రవ్వకాలు

రాపూరు మండలం అగర్తకట్ట, శిద్దలేశ్వరకోన, పంగిలి గ్రామాల్లో కొందరు అగంతకులు గుప్త నిధుల కోసం అక్రమ త్రవ్వకాలు జరుపుతున్నారు. అగర్తకట్ట ప్రాంతంలో ఇప్పటికే సీతాఫలాల చెట్లు, కోట వుండడంతో నిధులుంటాయని రాత్రివేళల్లో చార్జింగ్ లైట్లు తీసుకెళ్లి మరీ త్రవ్వకాలు చేస్తున్నారు. శిద్దలేశ్వరకోనలో దొరికే రంగురాళ్లకు గిరాకీ వుండడంతో ఇక్కడా త్రవ్వకాలు ఆగడంలేదు. పంగిలి గ్రామం పరిసరాల్లో కూడా ఈ తంతు కొనసాగుతూంది. స్థానికంగా కొందరు వ్యక్తులు ఈ త్రవ్వకాలకు సహకారం అందిస్తున్నారు. ఈ త్రవ్వకాల్లో గుప్త నిధులు దొరికాయో లేదో తెలియదుకానీ రాత్రివేళల్లో ప్రత్యేక

జిల్లావాసులు

వాహనాల్లో వస్తున్న ఈ అగంతకులను చూసి అత్యధికశాతం గ్రామస్తులు భయభ్రాంతులవుతున్నారు. పోలీసులు ఈ అక్రమ త్రవ్వకందార్లపై కన్నేయాల్సి వుంది.

బస్సు దోపిడి

నెల్లూరు - ప్రకాశం జిల్లా సరిహద్దుల్లోని పెదరాజుపాళెం వద్ద ఆదివారం రాత్రి ఏడు గంటలకు ఉదయగిరి డిపో బస్సు దోపిడికి గురైంది. దుండగులు గుర్తుపట్టడానికి వీలు లేకుండా ముఖానికి మసి పూసుకొని, కట్ డ్రాయర్లు ధరించి దోపిడి చేశారు. పామూరు నుండి ఉదయగిరికి బయలుదేరిన బస్సును రాజుపాళెం వద్ద రాళ్లు అడ్డంపెట్టి ఆపు చేశారు. బస్సులోని ప్రయాణికుల వద్ద ఉన్న 10వేల రూపాయల విలువ చేసే నగలు, నగదు తోపాటు కండక్టర్ వద్ద నున్న నాలుగువేలు లాక్కున్నారు. రోడ్డుకు అడ్డంగా రాళ్లు అమర్చడాన్ని గమనించి బస్సు వెనుకకు తప్పబోయిన డ్రైవర్ని చితకబాదారు. ఈ గ్రామానికి సమీపంలోనే గతంలో నకిలీ నక్సలైట్ల పేరుతో సంచరించడం, పామూరుపల్లె సర్పంచ్‌ను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసి పొందడం జరిగింది. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన పలువురికి బెదిరింపు లేఖలు అందడంతో స్థానికులే నకిలీ అన్నల పేరుతో దోపిడీలు చేసివుంటారన్న సందేహం కల్గుతోంది.

వేడెక్కిన ఉదయగిరి రాజకీయం

ఎన్నికలకు రెండేళ్లు గడువు వున్నప్పటికీ ఉదయగిరి నేతలు ఎత్తులకు పై ఎత్తులు వేసుకొంటూ ఒకరి కోటలోకి మరొకరు ప్రవేశించేందుకు వ్యూహ ప్రతివ్యూహాలతో మునిగి తేలుతున్నారు. ఈ రాజకీయ క్రీడలో శాసన సభ్యుడు కుంభం విజయరామిరెడ్డి పథకం ఫలించి పలువురు కాంగ్రెస్ సర్పంచ్‌లు, దేశంలోకి వలసలు ప్రారంభించారు. తొలుత వింజమూరు మండలం చాకలకొండలో ప్రారంభమైన వలసలు తాజాగా మర్రి

తరువ 12వ పేజీలో

ఉత్తర క్రియలు

మా అవ్వగారైన

జెట్టి బుజ్జమ్మ గారు

(లేట్ జెట్టి చంద్రశేఖర్ రెడ్డి గారి సతీమణి)

తేది 5-12-2002 పరమపదించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

ఉత్తరక్రియలు

నిలుపు: తేది 18-12-2002 బుధవారం పెద్దకర్మ: తేది 19-12-2002 గురువారం

26/419, రాజరాజేశ్వరిగుడి వెనుక, పోస్టల్ కాలనీ, 5వ వీధిలోని మా స్వగృహమునందు జరుగును.

కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

ఇట్లు

మనుమడు

నెల్లూరు మదన్‌మోహన్‌రెడ్డి - దేవసేన

మరియు కుటుంబ సభ్యులు



ఓం శ్రీ జెట్టి బుజ్జమ్మగారు

(లేట్ జెట్టి చంద్రశేఖర్ రెడ్డిగారి సతీమణి)

స్వర్గస్థులు : 5-12-2002

నెల్లూరు వుబుసుకు

కలెక్టర్ బదలీ పుకారే!

జిల్లా కలెక్టర్ అనంతరాముకి బదలీ జరిగిందన్న పుకార్లకు పుల్‌స్టాప్ పడిపోయింది. కలెక్టర్ ఆటివల ఆరు రోజుల పాటు సెలవుపెట్టి స్వంత పనిపై మైసూరుకు పోయారు. దీంతో ఆయన బదలీ జరిగిందని, ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా జాయింట్ కలెక్టర్ పంపిరసింగ్ రావత్‌కు బాధ్యతలు అప్పగించి వెళ్లిపోయారని కల్లకూరెట్ ఉద్యోగులు మొదలు, రాజకీయ నేతల వరకు అభిప్రాయపడ్డారు. అయితే ఇవన్నీ పుకార్లేనని కలెక్టర్ తన తండ్రికి అనారోగ్యంగా వుండడంతో బెంగుళూరులోని ఆస్పత్రిలో ఆయనను చేర్పించి అక్కడే ఉండి వచ్చారని తెలిసింది.

పన్నుల కోసం కసరత్తు

నెల్లూరు టౌన్‌లోని ఖాళీ స్థలాలపై మునిసిపాలిటి కన్నేసింది. టౌన్‌లో కట్టిన ఇళ్లకన్నా ఖాళీ స్థలాలే ఎక్కువగా వున్నాయని మున్సిపాలిటి లెక్కలు తేల్చింది. దీంతో ఖాళీ స్థలాలపై సర్వే జరిపించి, వాటిపై కూడా పన్ను విధించేందుకు నిర్ణయించినట్టు కమిషనర్ సాంబశివ రావు చెప్పారు. అనుమతి లేకుండా కట్టిన భవనాలపై కూడా పదిశాతం పెనాల్టీ విధించి వాటిని క్రమబద్ధీకరించే అవకాశం కల్పిస్తున్నారు. పెంచిన ఇళ్లపన్నులపై హైకోర్టు గతంలో మంజూరు చేసిన స్టే ఉత్తర్వులను కొట్టివేయడంతో పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు. ఈ నెలాఖరులోగా ఇళ్లపన్నులు కట్టిన వారికి వడ్డీలో కూడా రాయితీ ఇస్తామని కమిషనర్ ప్రకటించారు.

ఐఏబి సమావేశం 20న?

జిల్లాలోని పలుప్రాంతాల్లో మొదటి పంట వేసుకొన్న రైతులు తమ పొలాలకు నీరు విడుదల చేయమని కోరుతూ ఉద్యమాలు, నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో , నీటి పంపిణీపై గతంలో చేసిన నిర్ణయాలను పునఃసమీక్షించేందుకు, జిల్లా నీటిపారుదల అభివృద్ధి సలహా మండలి సమావేశం రెండవసారి ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 20తేది ఈ సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ నిర్ణయించినట్లు తెలిసింది. అక్టోబర్ 30తేది జరిగిన నీటి పారుదల అభివృద్ధి మండలి సలహా మండలిసమావేశంలో పెన్నా డెల్టా ప్రాంతంలోని లక్ష 40వేల ఎకరాలకు నీళ్లివ్వాలని నిర్ణయం తీసుకొన్నారు. నవంబరు నెలలో జిల్లాలో కురిసిన వర్షాలకు నాన్ డెల్టా ప్రాంతంలోని చెరువులన్నీ నిండడంతోకనుపూరు, కావలి, సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వల క్రింద పారుదల ఆయకట్టున్న రైతాంగం నాట్లు వేసుకొన్నారు. చెరువుల్లో ప్రస్తుతం వున్న నీళ్లతో ముప్పాతిక భాగం పంట పండిపోతుందని చివరిదశలో నీళ్లిస్తే పంట సురక్షితంగా ఇంటికొస్తుందని రాపూరు, ఆత్మకూరు, ఎమ్మెల్యేలు రామనారాయణరెడ్డి, బొల్లినేని కృష్ణయ్యలు చెబుతున్నారు. జిల్లామంత్రి చంద్ర మోహన్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఇ రఘుపతి మాత్రం డెల్టా ప్రాంతానికి ముందు ప్రతిపాదించిన లక్ష 40వేల ఎకరాలకు నీళ్లు పంపిణీ చేయడమే కనాకష్టమంటున్నారు. సోమశిల, ప్రాజెక్ట్ కట్టినప్పటినుంచి ఎప్పుడూ నీటికోసం రైతులు ప్రాజెక్ట్ వద్దకు వెళ్లి నిరసనలు తెలియజేయడం, నీళ్లు విడుదల చేయకుండా ఆపేయడం వంటి సంఘటనలు జరిగిన నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకొంది.

15కోట్లతో ఓపెన్ జైలు

నెల్లూరుకు సమీపంలోని కాకుటూరు వద్ద 75ఎకరాల స్థలంలో 15కోట్ల రూపాయలు వ్యయపరచి అత్యాధునిక ఓపెన్ జైలు పనులు మొదలెట్టేందుకు ప్రణాళిక సిద్ధమయ్యిందని జైళ్లశాఖ డిఐజి శామ్యూల్ జాన్సన్ చెప్పారు. శుక్రవారం నెల్లూరు వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. బంగోలు, నెల్లూరు జైళ్ల నుంచి ఖైదీలను కోర్టులకు వాయిదాలకు తీసుకెళ్లే సమయంలో పరారై పోయే సంఘటనలు జరుగకుండా కోర్టులు, జైలుకు మధ్య వీడియో లింకేజి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఖైదీల్లో మానసిక పరివర్తన తీసుకొచ్చేందుకు జైలులో యోగా, క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిరక్షరాస్యులైన ఖైదీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని వేగిర పరుస్తున్నట్లు వివరించారు.

కుటుంబాన్ని కడతేర్చిన రోడ్డు ప్రమాదాలు

విధి బలీయమైందన్నదానికి గురువారం విఆర్‌సి సెంటర్‌లో రిక్షాను ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయిన తెట్టు గ్రామానికి చెందిన సమీదాబీ(40) కుటుంబాన్ని ఉదహరించవచ్చు. ఆరేళ్ల క్రిందట ఓరోడ్డు ప్రమాదంలో సమీదాబీ కుమారుడు సుల్తాన్ చనిపోయాడు. ఈ కేసు కోర్టులో నడుస్తుంది. దీని వ్యవహారమై ఆమె భర్తతో కలసి రిక్షాలో వస్తుండగా, బస్సు ఢీకొట్టడంతో సమీదాబీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, సాబ్జాన్ ఆస్పత్రి పాలయ్యాడు.

రోడ్లమీద మురికినీరు

నెల్లూరు పట్టణంలో పలుచోట్ల డ్రైనేజి పైపులు పగిలిపోయి మురికినీరంతా రోడ్లమీదకు వచ్చి దుర్గంధం వెదజల్లుతూంది. ఎస్పీ బంగ్లా ఎదురుగా రోడ్డుమీద వున్న డ్రైనేజి పైపు పగిలిపోవడంతో మురికినీరు ఎస్పీ బంగ్లా గేటు వరకు వచ్చేశాయి. స్టోన్‌హౌస్ పేటలోని రేబాలవారి వీధిలోని డ్రైనేజి లీకేజితో చిన్నపిల్లల ఆస్పత్రి వరకు మురికి మడుగు తయారయ్యింది. డ్రైనేజిలు పగిలిపోతే తక్షణం స్పందించడం మునిసిపాలిటి ఎప్పుడో మర్చిపోయింది.

వెటరన్ క్రీడల్లో జానకీదేవి ప్రతిభ

విజయవాడలో ఈ నెల 6తేది నుంచి 8తేది వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెటరన్ అమెచ్యూర్ అథ్లెటిక్ మీట్‌లో నెల్లూరు క్రీడాకారిణి సోలా జానకీదేవి పాల్గొని, 80మీటర్ల హార్డిల్స్‌లో ప్రథమస్థానం పొంది బంగారు పతకాన్ని సొంతం చేసుకొంది. 1994 నుంచి వెటరన్ క్రీడల్లో పాల్గొని పలు పతకాలు సాధించిన జానకీదేవి ఈసారి జాతీయ వెటరన్ క్రీడల పోటీలకు ఎంపికయ్యారు. వెటరన్ క్రీడల్లో జిల్లాకు బంగారుపతకాన్ని సాధించిపెట్టిన జానకీదేవికి మా అభినందనలు.

విజయవంతమైన వైద్యశిబిరం

నెల్లూరు సంతే మార్కెట్ వద్ద నున్న మీనాక్షి డయాబిటిస్ మరియు ఎండోక్రైనాలజీ సెంటర్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత చక్కెరవ్యాధి వైద్యశిబిరం 9తేది నిర్వహించారు. 130 మంది వ్యాధిగ్రస్తులకు రక్త, థైరాయిడ్ పరీక్షలు చేసి మందులు పంచిపెట్టినట్లు నిర్వాహకులు డాక్టర్ మీనాక్షిసుందరి చెప్పారు.

రుత్విక్కు

2వ పేజీ తొరవ

ఇవన్నీ కట్టు కథలు. మునిసిపాలిటీలో ప్రజా ధన దోపిడీ ఎంత సిగ్గుమాలిన తనంగా జరుగుతున్నదీ తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే! కౌన్సిలర్లకు ఇట్లా నెల నెలా ఏదో ఒక రూపంలో పది పదిహేను వేల రూకలు ముట్ట చెప్పడం ఒక అలవాటుగా నడుస్తున్నదట. పాత కమిషనర్లు తెలివిగా దొంగ బిల్లులు వ్రాసి, చెక్కులిచ్చేవారు; ఈయనకంత తెలివి లేక పండగ అడ్వాన్స్ ఇచ్చేసినట్లున్నాడు. తప్పు చేసింది తమ కౌన్సిలర్లు కాబట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యే; ఆ తప్పు చేయించింది తాను కాబట్టి దేశం ఛేర్మన్ దొంగకు తేలు కుట్టినట్లు గమ్ముగుండిపోయారు.

రాజకీయవాదులు, అధికార్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని ఇట్లా దోచుకొని తినడం ఎంత దుర్మార్గం? ఈ సంఘటనపై ఉన్నతాధికారులెవరైనా శాఖాపరమైన దర్యాప్తు జరిపి, కమిషనర్‌ను, సిబ్బందిని, కౌన్సిలర్లను జైలుకు పంపితే తప్ప, బుద్ధిరాదు. ఈ దుర్మార్గాలు ఆగవు.

సణుగుడు

మొదటి పేజీ కొరవ

న్నది. గతంలో జైఆంధ్ర ఉద్యమం ఉధృతరూపంలో నడిచినప్పుడు స్వర్గీయ ఆనం వెంకటరెడ్డి ఎంత కఠోరంగా తన విధానానికి కట్టుబడి నిలబడింది గుర్తు చేసుకొంటే ఈనాటి వారి మనోచాంచల్యం అర్థమౌతుంది. ఊరు ఊరంతా తన ఇంటిపై విరుచుకపడినా తన నిర్ణయం మార్చుకోని ఉక్కు మనిషి ఆనం వెంకటరెడ్డి. నిబద్ధతకు నిర్వచనం ఆ పంతం! మరి ఇప్పుడు? ఒక్క జిల్లా పేరు మార్పు విషయంలోనే కాదు - కోర్టు దగ్గర ప్రభుత్వ స్థలంలో మసీదు కట్టినా; కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు ఆక్రమించి సాయిబాబా గుడికట్టినా ఈ నేతలు ఆ దురాక్రమణదారులకు మద్దతు ఇచ్చారు ఇది వరలో! రాజకీయవాదుల పతనానికి ఇప్పటి సంఘటనా ఒక ఉదాహరణ; అంతే!

***

నెల్లూరు ఎమ్మెల్యే శ్రీమతి ఉక్కాల రాజేశ్వరమ్మ మరొకసారి వీధులెక్కారు. ఆమె సుపుత్రుడు బుచ్చిరెడ్డిపాళెంలో చిన్న సైజు రౌడీ అవతారమెత్తడం గత వారం జమీన్‌రైతులో చదివే వుంటారు; ఇప్పుడు తాజాగా ఆమె అవినీతి చిట్టా విప్పుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి పెద్ద ప్రకటనే ఇచ్చారు. దిన పత్రికలన్నీ దాన్ని ప్రముఖంగా ప్రచురించాయి. అందులో ఎమ్మెల్యే గారు గ్యాస్ డీలర్ షిప్పులు అమ్ముకొన్న దగ్గరనుంచి; ఎమ్మెల్యే నిధుల్లో కమిషన్ల వరకు సవాలక్ష ఆరోపణలున్నాయి. బుచ్చిలో గట్టి అంబేద్కర్ భవన్ ఒక్కదానిలోనే ఆమె 30లక్షల రూపాయల వరకు దుర్వినియోగం చేస్తున్నదని; ఎమ్మెల్యే నిధులను కంప్యూటర్లు, పంచాయతీ వీధిదీపాలకు బదలాయిస్తూ లక్షల్లో కమీషన్లు తింటున్నదని; పనికి ఆహార పథకం పనుల్లో భోజనం మితిమీరిందని; నెల్లూరులో స్వర్ణకారుల భవనానికి ఎమ్మెల్యే నిధులిచ్చి, వారి నుంచి బంగారు నగలు స్వీకరించిందని... ఇట్లా చాలా ఆరోపణలే చేశాడు గోవర్ధన్‌రెడ్డి.

గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం వీడే కాదు - రాజేశ్వరమ్మ గారికి చాలా సన్నిహితుడు కూడా! ఎమ్మెల్యే టికెట్ ప్రయత్నం నుంచి ఆమె వెంట తోడుగా వుండినవాడు. రాజకీయేతరంగా కూడా స్నేహ సంబంధాలున్నాయి. అంత దగ్గరిచుట్టమే ఇంత తీవ్రమైన ఆరోపణలు చేశాడంటే - వాటి విశ్వసనీయత పరిశీలించదగ్గదై వుంటుంది. నిజానికి ఎమ్మెల్యే గారి మీద ఇటువంటి విమర్శలు చాలా కాలం నుంచే వున్నాయి. దివ్దవరపు కామాక్షయ్య గారి కుమార్తెగా రాజకీయాలలోకి వచ్చిన ఆమె పట్ల జనంలో ఏర్పడిన అభిమానం, ఆశలకు ఆదిలోనే కాలం చెల్లిపోయాయి. కామాక్షయ్య పార్లమెంట్ సభ్యుడిగా ఎంత ఉదాత్త వ్యక్తిత్వంతో వ్యవరించాడో, రాజేశ్వరమ్మ గారు అంత వివాదాస్పదంగా ప్రవర్తిస్తున్నారు. ఢిల్లీలో సైతం ఆమె ప్రవర్తన తతిమా తెలుగు ఎమ్మెల్యాలు కూడా విస్తుబోయేట్లుగా వుందని వినికిడి. రాజకీయాలలోకి వచ్చింది రాత్రికి రాత్రి కుబేరత్వం పొందడానికి అన్న దురభిప్రాయం వున్నట్లుంది ఆమెలో! ఇంత పెద్ద పదవి దక్కడం - పది మందికి ఉపయోగపడేందుకు దొరికిన అవకాశం అనే ఆలోచనే కన్పించడం లేదు.

స్వంత పార్టీలో, స్వంత మనుషులే తనను చీదరించుకునే పరిస్థితి తెచ్చుకోవడం రాజేశ్వరమ్మ గారికి ఎట్లా నప్పుతున్నదో తెలియదు. ఇప్పటికైనా ఆమె తన తీరు మార్చుకుంటే అందరూ అభినందిస్తారు.

శుభాకాంక్షలు



శ్రీ కర్తం ప్రతాపరెడ్డి, బాలాజినగర్
వికాస్ EM స్కూల్ అధినేత, నెల్లూరు.

వాడు విద్యార్థి సంఘనాయకునిగా
విద్య, విద్యార్థుల సమస్యలను
సమర్థవంతంగా పరిష్కరించి
విన్న ఓ మహోన్నత ఆశయంతో
వికాస్ విద్యా సంస్థను ప్రారంభించి
నిర్వహణా దక్షునిగా అందరి ప్రశంసలందు
కుంటున్న మా ప్రియ నేస్తం
ప్రతిభారెడ్డి
నేడు ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ & కాన్వెంట్స్
అసోసియేషన్ (APTCA)
జిల్లా అధ్యక్షునిగా
ఏకగ్రీవంగా ఎన్నికైన శుభతరుణాన

శుభాకాంక్షలతో

వడ్డే రవీంద్రనాథ్ చౌదరి
విజయదుర్గ ఇంజనీరింగ్ కంపెనీ
సుబేదారుపేట, నెల్లూరు
ఫోన్: 2334626

ఐ.రవీంద్రనాథ్ రెడ్డి
సాయిరాం ట్రేడర్స్
కాపుగుంట,
నెల్లూరు.

జంబో జెరాక్స్

ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రథమంగా
రిడక్షన్ మరియు ఎన్‌లార్జిమెంట్
మీ ప్లాన్లు, డిజైన్లు ఎంత పెద్దవైనా ఒకే sheetలో చేసి ఇవ్వడం మా ప్రత్యేకత.
● కలర్ జెరాక్స్ ● లామినేషన్
● స్పైరల్ బైండింగ్

శ్రీ రాఘవేంద్ర కలర్ జెరాక్స్
16/504, జొన్నలగడ్డవారి వీధి,
రాధా థియేటర్ ఎదురుగా, నెల్లూరు -1
Ph : 2328359

CMC Limited
(A Govt. of India Enterprise)
40% Less On CIT, DST, eDAST and All Short Term Courses
JOIN ONE SHORT TERM COURSE GET ANOTHER COURSE FREE
BASICS FREE
Opp. Sai Baba Mandir, Trunk Road, Nellore -1, Ph : 2306524.

హాహాకారాలు

మొదటి పేజీ కొరవ

ట్లుంది చంద్రబాబు ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకున్నాడు. వాయుగుండాలు, తుఫాన్ల ద్వారా వానలుపడి, రిజర్వాయర్లు నిండిపోతాయని భ్రమపడి ఈ ప్రతిపాదన ఉపసంహరించారాయన. కాని చుక్క వాన పడలేదు, ఒక్క రిజర్వాయర్ నిండ లేదు. కనీసం ఇప్పుడైనా ఆయన కర్ణాటక ముఖ్యమంత్రిపై వత్తిడి తెచ్చి వుండాల్సింది. ఈ విషయంలో తమిళనాడు జయలలిత చూపిన పోరాట పటిమలో పదోవంతు చంద్రబాబుకు వుండి వుండినా 50టిఎంసిల నీరు తెచ్చుకోవడం పెద్ద కష్టం కాదు. మెట్టూరు డ్యాంకు నీరు ఇచ్చే వరకు తాను నిద్ర పోలేదు. ఎస్.ఎం.కృష్ణనూ నిద్రపోనివ్వలేదు - జయలలిత. సుప్రీంకోర్టు ద్వారా ఆమె జరిపిన న్యాయపోరాటం చివరకు కృష్ణ పదవికే ఎసరు పెట్టింది. ఆమె తెగువ, చొరవల వల్ల తమిళనాడు రైతులు బతికి బయటపడ్డారు.

చంద్రబాబు ఎందుకు మౌనం వహించాడు అన్నది పెద్ద ప్రశ్న. ఆయనకు మొదటి నుంచి రైతులన్నా, వ్యవసాయం అన్నా ద్వేషభావం. తాను పుట్టింది రైతు కుటుంబంలోనే అయినా రైతుల పట్ల అయిష్టత, వ్యవసాయం మానేయమని ఉచిత సలహా ఇచ్చిన ప్రబుద్ధుడు. ఈ తాత్కాలిక పరిష్కారం విషయంలోనే కాదు - శాశ్వత ప్రాతిపదికన నీటి ప్రాజెక్టులు నిర్మించడంలోనూ చంద్రబాబు వైఖరి గర్హనీయమైనది. గత ఏడేళ్లలో ఆయన 52వేల కోట్ల మేర అప్పులు తెచ్చాడు; పన్నులు, కరెంట్ ధరలు, మద్యం అమ్మకాలు తదితరాల పెంపకం ద్వారా ఏటా 15వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం సృష్టించాడు. ఇన్ని లక్షల కోట్ల రాబడిలో పదవ వంతు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ కోసం వెచ్చించి వుంటే ఈ పరిస్థితి వచ్చేదా? తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన వెలుగోడు, బ్రహ్మంగారి మఠం, కండ్లేరు రిజర్వాయర్లు; శ్రీరాంసాగర్, శ్రీశైలం కాలవలు తదితరాలను పూర్తి చేసివుంటే ఎన్ని వందల టిఎంసిల నీరు మనం నిల్వ చేసుకొని వుండవచ్చు? కరవు కాలంలో అవి ఎంత ఉపయోగపడి వుండేవి?

తెలుగురౌడీలు

మొదటి పేజీ కొరవ

ఈ పరిస్థితికి పరాకాష్ట గట్టు భీముడు సోదరుడు, ఆయన అనుచరులు సికింద్రాబాద్‌లోని రైల్‌నిలయంలో సృష్టించిన బీభత్సం. కొండర్లు వేయడానికి పచ్చిన కాంట్రాక్టర్లను వారు రైల్వే అధికారుల సమక్షంలోనే భయపెట్టి, బెదరించి, చేతిలోని కాగితాలు పెరుక్కొని నానా ఆగం చేశారు. ఆ పంపుటన పత్రికలలో దుమారం రేపడంతో విధిలేక - భీముడు తమ్ముడు తిమ్మప్పను అరెస్ట్ చేసింది పోలీసు. ఇదిట్లా జరుగుతుండగానే టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత ఎర్రంనాయుడు సోదరుడు, ఎమ్మెల్యే అచ్చెం నాయుడు పంచాయతీరాజ్ ఇఎస్ఇ కార్యాలయంపై దాడి చేసి, ఒక పిఎను కొట్టి, గలభా సృష్టించాడు. మరొక ప్రక్క, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు బంధువులు ఆ జిల్లాలో జరిగే కొండర్లలో రింగ్ ఏర్పడ్డారని గగ్గోలు రేకెత్తింది. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో అయితే తెలుగుదేశం ఎమ్మెల్యేల దాదాగిరి వ్యవస్థీకృతం అయిపోయింది.

ఒక రాజకీయ పార్టీ ఇట్లా గూండాల నిలయం కావడం ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేదు. బీహార్ వంటి చోట్ల ఇది మామూలు కావచ్చు కాని, మనకు మాత్రం సరిపడని విషయం. ఇది వరకు రౌడీలు, గూండాలు రాజకీయవాదుల ఆశ్రయంతో చెలరేగి పోయేవారు; ఇప్పుడు రాజకీయవాదులే రౌడీలుగా తయారవుతున్నారు. ఈ దుష్టపరిణామాన్ని నియంత్రించకుంటే రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయం!

ఎరువులు

మొదటి పేజీ కొరవ

బాదుగకు ఇచ్చిన వ్యక్తులపై ఈ మేరకు వత్తిడి వస్తున్నట్లుంది.

పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో - తాము 600లారీ లోడ్‌లు మాత్రమే నకిలీ ఎరువులు విక్రయించామని రంగారావు చెప్పాడట. 600 లారీ లోడ్‌లు అంటే లక్షా ఇరవైవేల బస్తాలు; వాటి విలువ రమారమి ఐదున్నర కోట్ల రూపాయలు. అయితే వాస్తవంలో వారు అమ్మిన సరకు విలువ 15కోట్ల వరకు వుందని అంచనా. ఈ సరకు కొని, రైతులకు రిటైల్‌గా విక్రయించిన డీలర్లను విచారించి, స్టేట్‌మెంట్‌లు రికార్డు చేయడం పట్ల వ్యవసాయ శాఖ కాని, పోలీసు కాని ఆసక్తి చూపడం లేదు. డీలర్ల నుంచి సమాచారం సేకరిస్తే తప్ప ఈ కేసులో సాక్ష్యాధారాలు నిలువవు. వారి బ్యాంక్ అకౌంట్లు, కంపెనీల నుంచి కొనుగోలు చేసిన అసలు ఎరువుల వివరాలు కూడా సేకరించినట్లు లేదు.

ఈ కేసు దర్యాప్తును సిబిసిఐడికి బదలీ చేస్తున్నట్లు మంత్రి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించాడు. ఉన్నట్లుండి ఆ ఆలోచన ఎందుకు వచ్చింది అన్నది ప్రశ్న. ఇది మంత్రి తీసుకొన్న నిర్ణయమా? లేక పైనుంచి ఎవరైనా ఆ ప్రకారం ఆదేశాలు ఇచ్చారా? సిబిసిఐడి దర్యాప్తు కోరడమంటే ఇప్పటి పోలీసు విచారణ పట్ల నమ్మకం లేదనే కదా? సాధారణంగా క్లిష్టమైన కేసులను ఈ విభాగానికి మారుస్తారు. ఎరువుల కేసులో అంత సంక్లిష్టత ఏదీ లేదు. మొత్తం దగా స్పష్టంగా అర్థమైపోతున్నది. అటు వంటప్పుడు కేసు మార్చడం ఎందుకు? ఈ మార్పు జిల్లా పోలీసు యంత్రాంగానికి అవమానం కాదా?

అయితే సిబిసిఐడికి కూడా పెద్దగా విశ్వసనీయత లేదు. రాజకీయపరమైన కేసులు నీరు గార్చడానికి చంద్రబాబు క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ అనే పేరు కూడా వుంది.

రెడ్‌క్రాస్ పేరిట జరిగిన సిమెంట్ దగాపై కూడా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తుకు ఆదేశమిచ్చినట్లు చెప్పారు మంత్రి. సంబంధిత నిందితుడు మల్లికార్జునరావును పోలీసు అరెస్ట్ చేసింది.

ఇందులో మల్లికార్జునరావు ఒక్కడే నేరస్తుడని భావించలేము; రెడ్‌క్రాస్ నిర్వాహకులకు కూడా సంబంధం వుండని వినికిడి. వారిని విచారించడం లేదేమి?

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - నెల్లూరు

సిటిజన్ చార్టర్



శ్రీ జి.అనంతరాము IAS
జిల్లా కలెక్టర్ & ఛేర్మన్

1. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు ఈ క్రింది సేవలను అందించుటకై ఉద్దేశించబడినది.
   ఎ) స్వయం ఉపాధి కొరకు స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన పథకము ద్వారా ఆర్థిక సహాయం చేయుట.
   బి) స్వయం ఉపాధి పథకం కొరకు సర్టిఫికెట్ కార్యక్రమములకు మౌలిక సదుపాయములు కల్పించుట.
   సి) స్వయం ఉపాధి కొరకు సామర్థ్యం పెంపుదల, ఆర్థిక కార్యకలాపముల యందు మరియు పని నేర్పే తరములందు శిక్షణ ఇచ్చుట.
   డి) స్వయం సహాయక సంఘాలైన పొదుపులక్ష్మి గ్రూపులను బలోపేతం చేయుట మరియు పొదుపు లక్ష్మి గ్రూపుల పురోగతికి మహిళా బ్యాంకులను ఏర్పాటు చేయుట.
   ఇ) జిల్లా సహాయక అధికారి, మండల అభివృద్ధి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీనియర్ ఉద్యోగి మరియు సిబ్బంది సభ్యులుగా టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి వాటిలోని పొదుపులక్ష్మి సంఘముల పనితీరును మెరుగుపరచుటకు సంఘములను తనిఖీ చేసి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించవలయును.

2. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అందించు సేవా కార్యక్రమములు:

సేవా కార్యక్రమం		కాలపరిమితి లిమార్కులు
ఎ)	బ్యాంకులోనుతో ఎంపిక చేయబడినలబ్ధిదారులకు సబ్సిడీరూపంలో ఆర్థిక సహాయం చేయుట మరియు వాటి అమలుకు కృషిచేయుట.	10 రోజుల లోపు
బి)	శిక్షణకు కావలసిన మౌలిక కార్యక్రమములను నిర్వహించుట	నిరంతరం
సి)	స్వయం ఉపాధి సంఘములను బలోపేతం చేసి మరియు వారి అభ్యుదయమునకు మహిళా బ్యాంకులను ఏర్పాటు చేయుట	నిరంతరం
డి)	స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్టు సదుపాయం కల్పించుట	నిరంతరం

3. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చేపట్టు కార్యక్రమములు గూర్చి సమాచారము అందజేయగల అధికారులు:

సమాచార కార్యక్రమం	అధికారి పేరు, మరియు టెలిఫోన్ నెంబరు.	నిర్దేశింపబడిన మండలాలు
1) స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన 2) స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ 3) శిక్షణ 4) మౌలిక సదుపాయములు 5) మహిళా బ్యాంకులు 6) వృద్ధాప్య పింఛన్లు	1)డా॥ యం. జగన్మోహన్, M.Sc., Ph.D., ప్రాజెక్టు డైరక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	అన్ని మండలాలు
1) స్వర్ణజయంతి గ్రామ రోజ్‌గార్ యోజన 2) స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ 3) శిక్షణ 4) మౌలిక సదుపాయములు 5) వృద్ధాప్య పింఛన్లు	1) శ్రీ పిమస్తానయ్య అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (అకౌంట్స్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	నెల్లూరు, ఇందుకూరుపేట తోటపల్లి గూడూరు, వెంకటాచలం, ముత్తుకూరు
	2) శ్రీ ఎ. నరసింహారెడ్డి అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (యండిఐ) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	వాకాడు, కోట, చిట్టమూరు, పెళ్లకూరు ఓజిలి, సూళ్లూరుపేట దొరవారి సత్రం, తడ
	3) శ్రీమతి జి.ఇందిర అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (ఎహెచ్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	బుచ్చిరెడ్డిపాళెం, సంగం అత్మకూరు, అనంతసాగరం ఎఎస్‌పేట, పొదలకూరు చేజర్ల, కలువాయి.
	4) శ్రీ కె.కృష్ణ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (ఇండస్ట్రీస్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	కొండాపురం, కావలి, జలదంకి, బోగోలు, కోవూరు కొడవలూరు, విడవలూరు, దగదర్తి, అల్లూరు.
	5) శ్రీ బి. శ్రీనివాసులు అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (అగ్రికల్చర్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	రాపూరు, సైదాపురం, గూడూరు, మనుబోలు, చిల్లకూరు, వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి.
	6) శ్రీ టి.లంజయ్య అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (క్రెడిట్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	సీతారాంపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మర్రిపాడు, వింజమూరు, కలిగిరి.
6) మహిళా బ్యాంకులు	శ్రీమతి కె. కుసుమ కుమారి అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసరు, (వుమన్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు. ఫోన్: 2326657, 2331246 E-mail: drdanlr@netlinx.com	అన్ని మండలాలు

4. ఫిర్యాదుల పరిష్కార కేంద్రం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయము నందు ఏర్పాటు చేయబడినది. అక్కడ మీ ఫిర్యాదులు స్వీకరించబడును.
5. అన్ని ఫిర్యాదులు 7 రోజుల లోపల గుర్తించి, పరిష్కరించబడి 15రోజుల లోపల మీకు సమాచారం అందజేయబడును.
6. వినియోగదారులతో సంబంధాలు: ఎ) ప్రజల నుండి సలహాలు స్వీకరించబడును. బి). ప్రజల అభిప్రాయమును తెలుసుకొనుటకు కృషి చేయబడును. సి). ప్రజలతో సమావేశములు నిర్వహించబడును. ఎవరైనను ఈ సమావేశములో పాల్గొనదలచినారు, ప్రాజెక్టు డైరక్టరు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నెల్లూరు వారిని సంప్రదించవలెను.
7. సేవా కార్యక్రమముల పని తీరును మెరుగు పరచుటకు సిటిజన్ చార్టర్ మన జిల్లాలో సమైక్య కృషి, ఈ క్రింద తెలిపిన విధముగా మీ సహాయము కోరుచున్నది.
   ఎ) స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన కార్యక్రమము క్రింద ఆర్థిక సహాయము, మౌలిక సదుపాయములు, శిక్షణ, మహిళా బ్యాంకులు, స్వయం సహాయక సంఘాలు తదితర విషయములలో మీ సలహాలు కోరుచున్నది.
8. గైడ్ బుక్ వ్యాండ్ పుస్తకము వినియోగదారుని సహాయ కార్యక్రమములు
   మేము వినియోగదారుల మార్గదర్శకత్వమునకు స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన కార్యక్రమం మీద వ్యాండ్ పుస్తకములు ముద్రించినాము. దయచేసి పర్యవేక్షకులు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరువారిని వివరములకు సంప్రదించగలరు.
   మా వినియోగదారుని సహాయార్థము టెలిఫోన్ నం. 2326657, 2331246

డా॥ యం.జగన్మోహన్ M.Sc., Ph.D.,
ప్రాజెక్టు డైరక్టర్,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నెల్లూరు.

అన్నం పరిమాణం ప్రధానం

కె.రమణాయ్య ముంగమూరు

* రెండేళ్లుగా షుగర్ వ్యాధితో బాధ పడుతున్నాను. రక్తంలో షుగర్ లెవల్ కంట్రోల్‌లో వుండడం లేదు. రెండు పూటలా వరి అన్నం తింటాను. ఆహారాన్ని క్రమబద్ధీకరిస్తే తప్ప షుగర్ కంట్రోల్ కాదని మిత్రులంటున్నారు? సలహా ఇవ్వండి!



డా॥ బి.వి.ఎస్.రవిశంకర్
M.B.B.S. D.Diab(Croatia)
షుగర్ వ్యాధి నిపుణులు
రవి డయాబిటిస్ రిసెర్చ్ సెంటర్
పాగతోట, నెల్లూరు

రెండు పూటలా వరి అన్నం తింటే షుగర్ కంట్రోల్‌లో వుండదనేది సత్య దూరం. కాని తినే పరిమాణం మాత్రం ముఖ్యం. వరి, గోధుమ, రాగులు, సజ్జలు, జొన్నలు అన్నీ పిండి పదార్థాలే. వీటిలో 70శాతం వరకు పిండి పదార్థాలుంటాయి. పిండి పదార్థాలు ఎక్కువైతే రక్తంలో షుగర్ శాతం పెరుగుతుంది. 80గ్రాముల బియ్యాన్ని ఉడికించిన తర్వాత ఎంత అన్నం అవుతుందో ఒకసారి తూచి అదే పరిమాణంలో ప్రతి దినం తినడం మంచిది. చిన్న చపాతీ లైతే మూడింటికి మించి తినకుండా నిత్యం వాడే షుగర్ మాత్రలు వాడితే వ్యాధి అదుపులో వుంటుంది.

డి.సుధేష్ణ నెల్లూరు

* మా అబ్బాయికి ఏడేళ్లు. సంవత్సరం క్రిందట పరీక్షలో షుగర్ వుందని తేలింది. ప్రస్తుతం ఇన్సులిన్ ఇస్తున్నారు. జీవితాంతం ఇవి ఇంతేనా?

మీ అబ్బాయికి వచ్చింది మొదటి రకం మధుమేహవ్యాధి. 18సంవత్సరాల లోపు వయస్సు వారికి సహజంగా ఇది వస్తుంది. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో అడుగంటి పోయినప్పుడు ఇది వస్తుంది. కొన్ని విష జ్వరాల మూలంగా ఈ విధంగా జరుగుతుందంటున్నారు. పూర్తిస్థాయి పరిశోధనలు ఇంకా పూర్తి కాలేదు. ఇన్సులిన్ ఉత్పత్తి శరీరంలో లేనప్పుడు ప్రతి నిత్యం ఇంజక్షన్ ద్వారా తీసుకోవల్సిందే. మానితే వాంతులు, ఫిట్స్ తర్వాత కోమాలోకి వెళ్లినవారు వున్నారు. ఇంజక్షన్ నొప్పి అనుకొన్న ప్పుడు ఇటీవల కొత్తగా వచ్చి వున్న ఇన్సులిన్ పెన్స్ వాడడం మంచిది. భవిష్యత్తులో ఇన్సులిన్ ఇన్‌హేలర్స్ వస్తాయి. వ్యాధి గ్రస్తులకు అప్పుడెంతో స్వాంతన చేకూరుతుంది. మా హాస్పిటల్‌లో 18ఏళ్లలోపు పిల్లలకోసం 'జువినైల్ డయాబెటిస్ క్లబ్' పెట్టాం. దీనిలో చేరిన వారందరికీ ఇన్సులిన్ ఉచితంగా ఇస్తాం.

కొత్త దంతాల మధ్య ఖాళీలు సహజం

సి. కృష్ణవేణి కోవూరు

* మా పాపకు ఏడేళ్లు. పై దంతాల మధ్య ఖాళీలున్నాయి. వీటిని ఏ వయస్సులో క్లిప్పుల ద్వారా సరి చేయవచ్చు?

మీ పాపకు ఈ మధ్యే పాల దంతాలు ఊడిపోయి శాశ్వత దంతాలు వస్తుంటాయి. ఈ సమయంలో చాలా మంది పిల్లల పై దంతాల ముందు భాగంలో ఖాళీలు కనపడుతుంటాయి. శాశ్వత దంతాలన్నీ వచ్చే ఈ ఖాళీలు పూడిపోతాయి. పన్నెండేళ్ల తర్వాతే క్లిప్పుల జోలికి పోవాలి.

షేక్. పర్వీన్ నెల్లూరు

* నాకు 18ఏళ్లు. పళ్లమోద పళ్లుంటాయి. దీని వల్ల వీటిని సరిగ్గా శుభ్ర పర్చుకోలేక పోతున్నాను. నా సమస్యకు పరిష్కారం ఏమిటి?



డా॥ డి.నారాయణరెడ్డి M.D.S. (Osm)
డెంటల్ ప్రోస్థటిక్ & ఇంప్లాంట్ స్పెషలిస్టు
డివన్‌ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్,
పాగతోట, నెల్లూరు

పళ్లు ఈ విధంగా వుండడం వల్ల వీటి మధ్య ఆహార పదార్థాలు చిక్కుక పోయి చిగురు వాచి, ఆ తర్వాత పళ్లు ఊడిపోయే ప్రమాదముంది. ఫిక్స్‌డ్ క్లిప్పులు ఆరునెలల పాటు పెడితే ఈ పళ్లు చక్కబడతాయి. ఈ విధంగా వుండే పళ్లను శస్త్ర చికిత్స ద్వారా సరిచేయలేం. దవడల పొచ్చు, తగ్గులు మాత్రమే శస్త్ర చికిత్స ద్వారా సరిచేయవచ్చు.

ఎం. విద్యుల్లత నెల్లూరు

* మా పాపకు ఐదేళ్లు. చివరి పాల దంతాలు పాడై నొప్పితో అల్లాడిపోతుంది. వీటిని తీయిస్తే ఏమైనా సమస్యలుంటాయా?

పాలదంతాలు, శాశ్వత దంతాలు వచ్చే ముందు ఊడిపోతాయి. పాలదంతాలు పెరికించడం వల్ల శాశ్వత దంతాలు ఎగుడు, దిగుడుగా వస్తాయి. దంతాలు తీయకుండా చికిత్స చేయడమే మంచిది.

సూపర్ స్పెషలిస్టులతో
ఆరోగ్య సలహాలు

వీరకుల ఆరోగ్యవరమైన సందేహాలకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందించడం కోసమే ఈ శీర్షిక, మీ సందేహాలు, ప్రశ్నలు

ఆరోగ్య దీపిక,
జనార్దన
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354
చిరునామాకు పంపండి

గర్భసంచి పుండుకు ఐస్‌వైద్యం

ఎం.సుప్రజ చగదర్తి

* నా వయస్సు 21సంవత్సరాలు. పెళ్లయి రెండేళ్లయ్యింది. థైరాయిడ్ సమస్య వుంది; నెల సరి సరిగ్గా రాదు. నాకు పిల్లలు పుడతారా?

థైరాయిడ్ సమస్య వున్నవాళ్లకు నెలసరి సరిగ్గా రాదు. ఈ వ్యాధిని అదుపుచేసే మందులు నిత్యం వాడుతూ, గైనకాలజిస్ట్‌ను తరచూ సంప్రదిస్తూ నెల సరి వచ్చే మందులు వాడితే ప్రయోజనం వుంటుంది. నెలసరి ఖచ్చితంగా వస్తే పిల్లలు తప్పకుండా పుడతారు.

కె.అమ్మణ్ణి నెల్లూరు

* నా వయస్సు 35ఏళ్లు. ఐదేళ్ల క్రితం కడుపులో నీటిగడ్డ వుం దని ఆపరేషన్ చేసి తీసేశారు. ఇటీవల పరీక్షలు చేయించు కొంటే రెండవ ప్రక్క నీటి గడ్డ వుంది. దీనికి ఆపరేషన్ చేయాలా? మందులతో తగ్గిపోతుందా?

నీటి గడ్డ సైజు చిన్నదైతే మందులకు తగ్గిపోతుంది. పెద్దదైతే ఆపరేషన్ తప్పనిసరి. గడ్డ మెలితిరిగితే కడుపు నొప్పి వస్తుంది. ఆ సమయంలో ఆపరేషన్ అప్పటికప్పుడు చేయాల్సిందే.

డి.గీతావాణి ముచ్చిరెడ్డిపాళెం

* ఇటీవల యూరిన్‌లో ఇన్‌ఫెక్షన్ కనపడింది. స్కానింగ్ తీస్తే గర్భసంచిలో గడ్డ వుందన్నారు. దీనివల్ల ఏదైనా ప్రమాదమా? సలహా ఇవ్వండి?

గడ్డ పల్ల బ్లీడింగ్, కడుపునొప్పి సమస్యలుంటే ఆపరేషన్ చేయాలి. లేకుంటే మందులువాడితే సరిపోతుంది.

ఎస్.కామాక్షి గూడూరు

* మూడు నెలల గ్రితం ముత్యాల గర్భం వస్తే తీసే కాయ. మళ్లీ ఎప్పటి వరకు గర్భంరాకుండా వుంటే మంచిది?



డా॥ పి. తనూజ
MBBS.DGO.FAGE
గర్భకోశ వ్యాధుల నిపుణులు
సాయికృప బిల్డింగ్స్, శంకర అగ్రహారం
విజయమహల్‌గేటు వద్ద, నెల్లూరు

ముత్యాలగర్భం ఒకసారి వచ్చాక, ఒక ఏడాది వరకు గర్భం దాల్చకుండా వుండడమే బెటర్.

ఇ.మృదుల ఆత్మకూరు

* నా వయస్సు 30ఏళ్లు. గర్భసంచిలో పుండు వుందన్నారు. మందులకు తగ్గుతుందా?

గర్భసంచిలో పుండు మందులకు సహజంగా తగ్గదు. ఒకసారి పాప్‌స్మియర్ చేయించుకొని ప్రమాదం కలిగించని పుండయితే రెండు, మూడుసార్లు ఐస్ ట్రీట్‌మెంట్ చేయించుకోవాలి. అప్పుడూ తగ్గకపోతే ఆపరేషన్ చేయాల్సిందే.

మొలలకు ఆపరేషన్ బెస్ట్

ఎం.శ్రీధర్ నెల్లూరు

* గత కొన్ని రోజులుగా మొలలతో బాధపడుతున్నాను. ఇవి మందులకు తగ్గుతాయా? ఎటువంటి చికిత్స చేయించుకోవాలో సలహా ఇవ్వండి?

మొలల తీవ్రతను బట్టి 1, 2, 3 అని గ్రేడ్ చేస్తుంటారు. గ్రేడ్‌వన్,



డా॥ టి.శ్యామ్ సుందర్
M.S. ATLS ALS (UK)
ఎండోస్కోపిస్ట్ & లాప్రోస్కోపిక్ సర్జన్
స్నేహ సర్జికల్ క్లినిక్
పాగతోట, నెల్లూరు

టూ రకం మొలలకు బాండింగ్, Sclerotherapy, లేజర్ చికిత్సలు మంచి ఫలితాలిస్తాయి. ఓపిలోని ఈ చికిత్సలు చేయించుకొని వెంటనే ఇంటికి వెళ్లిపోవచ్చు. గ్రేడ్ 3 రకం మొలలకు ఆపరేషన్ తప్పనిసరి. ఆపరేషన్ చేయించుకొన్నాక మలం కష్టం లేకుండా పద్ధెండురోజులు సహకరించే ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఆకుకూరలు, పీచు పదార్థాలు తింటే మంచిది.

టి.కృష్ణయ్య వెంకటగిరి

* పరీక్షలు చేస్తే డాక్టర్ Hbs-Ag Positive వెపపై టిన్-బి అన్నారు. ఎలా ఈ వ్యాధిని నయం చేసుకోవాలి?

వైరస్ క్రిముల వల్ల వచ్చే పసిరికలు ఎ,బి,సి తోపాటు పలురకాలున్నాయి. హెపటైటిస్ 'ఎ' మినహా మిగతావన్నీ ప్రమాదకరమే. హెపటైటిస్-బి వున్న వారికి Hbe-Ag తోపాటు కాలేయాన్ని పూర్తిగా పరిశీలించే పరీక్షలు చేయించాలి. తీవ్రతను బట్టి Lamivudine మందు వాడాలి. సాధారణంగా Hbs-Ag టెస్ట్‌లో నెగటివ్ రిపోర్ట్ రావడానికి ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు పడుతుంది. నాటు మందులు వాడకుండా అనుభవంగల డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స కొనసాగిస్తే మంచిది.

పి.వి.రమణ నెల్లూరు

* నాకు 28ఏళ్లు. రోజుకు అరడజను సార్లు లెట్రిన్‌కు వెళ్తాను. చీము, బంక, అప్పుడప్పుడు రక్తం కూడా పడుతుంది. కడుపులో నొప్పికూడా వుంటుంది? పరిష్కారమేమిటి?

ఈ సమస్యలన్నీ పేగు పొక్కడం, పేగుకదలిక ఎక్కువపడం వల్ల వస్తాయి. పేగు పొక్కిన తీవ్రతను కొలనోస్కోపి పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు. ముందు మందులువాడి పెద్ద పేగు అంతా ఖాళీ చేసి తర్వాత సన్నట్యూబు పంపి మల ద్వారం పద్ద కెమెరా పెట్టి ఈ పరీక్ష చేస్తారు. పేగు పరిస్థితి తెలుసుకొని మందులు వాడితే సమస్య తగ్గిపోతుంది.

వాస్తు లేకపోతేనే యంత్రం

* వాస్తులో వాస్తు వర్గుసంఖ్య ఎన్ని రకాలు? అందులో 17, 27 సంఖ్యల ప్రాముఖ్యత ఏమిటి?

డా. ఎన్.సుప్రసన్నాచార్యులు చెన్నై

పదసంఖ్యను 4 చేత పెచ్చించి, 27తోభాగిస్తే 'శేషాన్ని' యోగం అంటారు. యోగసంఖ్య 27రకాలు - ఇందులో 17వ్యతిపాత, 27వైధృతి అశుభ ప్రదాలు. మిరొకసారి 'భృగు సంహిత' చదవండి. మరిన్నివివరాలు తెలుస్తాయి.

* అపార్టుమెంటులో 'ప్లాటు' ఉత్తరం వైపు వస్తుంది తీసుకోవచ్చా?

గృహవాస్తు
ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి
ఫోన్: 338159

వై.వి.విజయలక్ష్మి నెల్లూరు

వాస్తు బాగుందోలేదో ముందు చూపించండి. ఆపై 'ఉత్తరం'సంగతి చూద్దాం.

* దక్షిణంలో మాయింటి పెరట్లో కరివేపాకు చెట్టున్నది. ఉంచవచ్చా?

డా. సుమిత్ర నెల్లూరు

ఒక్క 'ఉత్తర', 'తూర్పు' ఈశాన్యాల్లో తప్ప - ఏవైపునైనా కరివేపాకు చెట్టు వుంచవచ్చు - మీకే కష్టాలు రావు.

* యంత్రంతో సరిపెట్టుకొనేపనైతే ఇక ఇల్లు పడగొట్టడమెందుకు?

ఎన్.సత్యనారాయణ చెన్నై

ఇంటిని వాస్తుపరంగా సరిచేయలేనపుడే 'యంత్రం' పెడతారు. అదీ మిారర్థం చేసుకోవలసింది.

* అడవికొట్టి ఊరు కొత్తగా నిర్మించుకొన్నాం శ్మశానం ఎటువైపు ఉండాలి?

వి. లక్ష్మీదేవమ్మ ఖమ్మం

మీ 'సుగాలిమిట్ట'కు ఉత్తరం వైపున 'శ్మశానం' హద్దులు ఏర్పాటు చేసుకోండి. అంటే నమాధుల తలలు మీ ఊరివైపు ఉండాలి దక్షిణం వైపు.

* ఆగ్నేయంలో వంటగది కుదరదు - ఈశాన్యంలో 'బావి' కుదరదు...?

మగ్గిన బాలయ్య వెనుగొండ

కుదరకపోతే ప్రత్యామ్నాయాలున్నాయి. అసలు విషయం చెప్పి, ప్లాను పంపిస్తే సినలైన పద్ధతులు చెబుతాను.

* వాస్తు మహత్యాలు పూజలు నమ్మతిస్తారా?

తత్తిన బాలలక్ష్మి కర్నూలు

వశిష్ఠ, భృగు, విశ్వామిత్రాది మహర్షులు వాస్తులో తొలుత పూజల్నే నమ్మతిస్తున్నారు.

టాబూ కోసం `హరి' పట్టు

హైదరాబాదు సినిమా వార్తలు

లాహిరి...లాహిరి...లాహిరిలో చిత్రం తర్వాత దర్శకుడు వైవిఎస్ చౌదరి మళ్లీ తీస్తున్న చిత్రంలోనూ హరికృష్ణ ముఖ్యభూమిక పోషిస్తున్నాడు. ఈ చిత్రంలో హరికృష్ణ సరసన నటించడా నికి టాబును వైవిఎస్ చౌదరి ఒప్పించి నట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు హరి కృష్ణ పక్కన నటించే హీరోయిన్లకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. కాని ఇకపై తనతో పేరున్న హీరోయిన్లు మాత్రమే నటించాలని హరికృష్ణ పట్టుబట్టడంతో చాదరి, టాబును వప్పించాడంటున్నారు. హరికృష్ణ సరసన మిరేమిటని కొందరు టాబుకు ఫోన్‌చేసి చెప్పారట. ఫ్యాన్సీ పారితోషికం ఆఫర్‌తో టాబు పర్వాలేదంటుంది.

మరో సిమ్రాన్‌నవుతా

బెంగుళూరుకు చెందిన ఏరీన్ మోడలింగ్ రంగం నుంచి నటనా రంగంలోకి అడుగుపెట్టింది. తమిళంలో సత్యరాజ్ కుమారుడి సరసన `తుళ్లువదో ఇల్లమై' చిత్రంలో నటించి తమిళ కుర్రకారు మనసులు దోచుకొంది. ఏరీన్ ఒంపుసొంపులు దాచుకోకుండా ఆ చిత్రంలో తెగబడి నటించడంతో తమిళంలో చాలా ఆఫర్లు వచ్చాయి. అంత ఎక్స్‌పోజింగ్ ఇబ్బంది అనిపించలేదా అంటే ప్రారంభంలో శ్రీదేవి లాంటి అగ్ర హీరోయిన్లు చెయ్యలేదా? నా అందంతో, నటనతో నేను ప్రేక్షక ఆదరణ సంపాదిస్తాను. ఇందులో సిగ్గుపడాల్సింది ఏమీ లేదు. ఎక్స్‌పోజింగ్‌కు నేను రెడీ

కొనవు 11వ పేజీలో

చీరలో `జీనత్'

70వ దశకంలో హిందీ చిత్ర రంగంపై అంగాంగ ప్రదర్శనతో ఉర్రూత లూపిన హీరోయిన్ జీనత్‌అమన్‌కు ఇప్పుడు 50ఏళ్లు నిండాయి. తన 50వ పుట్టినరోజు సందర్భంగా చీరకట్టి మళ్లీ నటనకు శ్రీకారం చుట్టింది. పెళ్లి చేసుకొని తెరమరుగైన జీనత్ 50 సంవత్సరాలకు నిండైన చీరతో ఒక నాటకంలో నటించింది. `పతి-పత్నీ-ఔర్ ఓ' చిత్ర దర్శకుడే ఈ చుపోకే చుపోకే నాటకానికి దర్శకుడు. నాటకం ఆరంభానికి ముందు ఆమె మాట్లాడుతూ జీనత్ అనగానే షార్ట్‌హెయిర్, షార్ట్‌డ్రస్‌లు తలపునకు వస్తాయి. కానీ ఆ రోజులు పోరాయి. వయసుతోపాటు స్టైలూ మార్చాను. అప్పట్లో ఫీల్డ్‌లో నిదొక్కుకోవటానికి అలా చేయాల్సివచ్చిందని

50ఏళ్లకు జ్ఞానోదయం

మెట్టవేదాంతం వల్లించింది.

రాశి చిటపటలు

2మచ్ దర్శకుడు వీరు.కెపై హీరోయిన్ రాశి చిటపటలాడుతోంది. కూలీ చిత్రం షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ 2మచ్ దర్శకుడు చెప్పిందొకటి చేసిందొకటి. నా కెరీర్‌లో ఇలాంటి వ్యక్తిని ఇంత వరకూ చూళ్లేదు. నాకు చెప్పిన కథకు భిన్నంగా కెమాక్స్‌లో నా క్యారక్టర్ మార్చేశాడు. అదీ డబ్బింగ్ దశలో. హీరో సరసన అని చెప్పి ఇంకొకరి జంటగా మార్చేశాడు. బూతు సినిమాగా 2మచ్‌ను తీశాడు. ఈ సినిమా నా స్థాయిని దిగజార్చింది. నా ఫ్యాన్స్ పేరుతో పబ్లిసిటీ కోసం ఆ చిత్ర దర్శకుడు ఓ డ్రామాఆడాడు. అయితే నటిగా నా స్థాయిని గుర్తించబట్టే దర్శకుడు తేజ, మహేష్‌బాబును హీరోగా పెట్టి తీస్తున్న చిత్రంలో అవకాశమిచ్చారని, ఇక నుంచి వాల్యూ వున్న దర్శకుడు, బ్యానర్లలోనే నటిస్తానని ప్రకటించింది.

ఖడ్గం పదునుగానే ఉంది

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

సమకాలీన సమస్యల విషవలయం నేపథ్యంతో, మత సామరస్యం, దేశభక్తి నిండిన కథతో సుంకర మధుమురళి కృష్ణవంశీ దర్శకత్వంలో "ఖడ్గం" చిత్రం నిర్మించాడు. ఈనాడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న స్వార్థం, దోపిడీ విధానం, మతద్వేషం, ఉగ్రరిజం ఇతి వృత్తంతో ప్రజలను ప్రభావితం చేసే ధ్యేయంతో "ఖడ్గం" చిత్రం నిర్మించబడింది.

రకరకాల దుష్టశక్తులపై ఖడ్గచాలనం చేసే నీతిమంతులు, వీరులు ఈనాడు మనకొనికి అవసరమని వారిని ముందుకు రమ్మని ఈ చిత్రం పిలుపునిస్తుంది. ఈ చిత్రంలో ఖడ్గం అంటే ఆయుధం కాదు. అదొక ధీశక్తి, ఆ ధీశక్తి, ఆ ధీరగుణం, ఆ వీరత్వంతో, న్యాయం కుత్తుకను సడిపీధిలో కోసే రాక్షసమూకను, మానవత్వాన్ని మట్టుబెట్టి మతోన్మాదులను, సమూలంగా సంహరించేందుకు పదునైన ఖడ్గంగా మారి తీరాలి; ప్రతి ఒక్కరూ విక్కుంఠించాలి. సమసమాజం నిర్మించాలి. ఈశ్వర్, అల్లా, ఏసు ఒకటే అనే మతసామరస్యాన్ని సాధించాలి. ఈ ఆశయాలన్నింటిని కథకుడు, దర్శకుడు అయిన కృష్ణవంశీ చూపి ప్రతిఒక్కరిని ఉత్తేజపరిచాడు.

కలుషిత సమాజంలో ఖడ్గం ఝళిపించేందుకు ముగ్గురు యువకులను ఎన్నుకున్నాడు దర్శకుడు. ఆ ముగ్గురు యువకులుగా శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్, రవితేజ నటించారు. వీరు హైదరాబాద్ వీధులను రణస్థలిగా మారుస్తున్న బూర్వాలను, పడగవిప్పి బుసలుకొట్టే ఉగ్రవాదులను హతమార్చేందుకు ఖడ్గధారులవుతారు. పాకిస్తాన్, ఇండియా ఘర్షణల మీద ఆధారపడి నడిచే కథలో వీరు హిందూ ముస్లిం సహోదర భావాలకు ప్రతీకగా ఉంటారు.

హైదరాబాద్ పోలీస్‌సెల్‌లో బందీగావున్న మసూద్‌భాయ్‌ని ఎలాగైనా తీసుకరావాలని పాకిస్తాన్‌లోని ఆల్‌ఖైదా ట్రైనింగ్ క్యాంపులో శిక్షణాధికారి అక్కడ శిక్షణపొందిన ఉగ్రరిస్టులకు హుకుం జారీ చేస్తాడు. అజహర్‌ఖాన్ ఈ ప్రయత్నానికి పూనుకొంటాడు. ఆ ప్రయత్నంలో జరిగే కొన్ని సంఘటనల తర్వాత అజహర్‌ఖాన్ హతమవుతాడు.

మతసామరస్యం, దేశభక్తికి సంబంధించిన కథావస్తువులోని వివిధ కోణాలను, వాటి తీవ్రతను పదునైన భావాలతో ఖడ్గసృష్టి చేశాడు దర్శకుడు. ప్రతిసన్నివేశాన్ని పట్టుగా నడిపించాడు. ఉత్తేజ్ మాటలు చెప్పుకోతగ్గవి. కాని అక్కడక్కడ బ్యాలెన్స్ తప్పాయి. "ఓంకారనాదంతో అంకురించిన వేదధాత్రికి" అనే పాట వినసగింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం బాగుంది. శ్రీకాంత్ పోలీస్

కొనవు 11వ పేజీలో



`ఈ అబ్బాయి చాలా మంచోడు'లో రవితేజ, వాణి

రూటు మారిన యుక్తా

ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకొన్న వారిలో నటిగా సిలబొక్కుకొంది ఒక్క ఐశ్వర్యరాయ్‌నే. చక్కని ఒడ్డూ పొడుగూ, దేహపుష్టి కల్గిన యుక్తాముఖి మిస్‌వరల్డ్ అయ్యాక ఆటు మాడలింగ్‌లోనూ, ఇటు సినీరంగంలోనూ పెద్దగా అవకాశాలు రాలేదు. సినీ పండితులు మాత్రం ఆమె ఎక్కువ ఎత్తుండడమే శాపమంటారు. తాను నటించిన హిందీ చిత్రం ప్యాసా ఫ్లాప్‌కావడంతో యుక్తాను పట్టించుకొనే వారే లేకుండా పోయారు. దీంతో యుక్తా నటనకు స్వస్తి చెప్పి సంగీత సాగరంలో మునగదీ తేంది. మా తాతయ్య నాది చాలాచక్కని గొంతు అంటుండేవారు. పియానోకూడా వాయిస్తాను. అందుకే వచ్చే ఏడాది స్వయంగా ఒక మ్యూజిక్ ఆల్బం రూపొందిస్తాను. అది క్లిక్ అయితే ఇక నా డెడికేషన్ మ్యూజిక్‌కే అంటోంది యుక్తా ముఖి.

భూమి గుండ్రంగా వుంది

భూమి గుండ్రంగా వున్నపుడు సినీ అవకాశాలకోసం ఎక్కడైనా ప్రయత్నించవచ్చుంటుంది ఖుషీ ఫేం భూమిక. ముంబాయికి చెందిన భూమిక చాన్నాళ్ల మొదట హిందీ చిత్రాల్లోనే అవకాశాలకోసం ప్రయత్నించింది. అవకాశాలు రాకపోయేసరికి దక్షిణాదికి వచ్చి తెలుగు తమిళ చిత్రాల్లో అవకాశాలు దొరకబుచ్చుకొంది. తమిళంలో సూపర్ హిట్టయి తెలుగు, కన్నడంలో రీమేక్ అయిన `సేతు' చిత్రాన్ని హిందీలో తీస్తున్నారు. ఈ చిత్రంలో సల్మాన్‌ఖాన్ సరసన భూమికను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. చెన్నై నుంచి ముంబాయి బయలుదేరే ముందు

ఆల్బమ్స్ తయారీతో బిజీ

విలేఖరులతో భూమిక మాట్లాడుతూ అవకాశాలకోసం ముంబాయిలో బయల్దేరి తిరిగి ముంబాయి చేరుతున్నాను. ఎంతైనా భూమి గుండ్రంకదండీ అంది. బ్యాడ్‌బాయ్ సల్మాన్ సరసన భూమికను ప్రేక్షకులు ఆదరిస్తారో తిరిగి చెన్నై తరుముతారో వేచి చూడాల్సిందే.

మళ్లీ వెండి తెరపై వెలుగుతా!

గతంలో తెలుగులో అగ్రహీరోలందరి సరసన హీరోయిన్‌గా నటించిన నగ్మా కొద్దికాలం గ్యాప్ తర్వాత అల్లరి రాముడు చిత్రంలో ఎన్టీఆర్‌కు అత్తగా నటించి ప్రేక్షకుల నోళ్లల్లో నానింది. ప్రస్తుతం `నినుచూడక నేనుండలేను' చిత్రంలో యువహీరో సచిన్‌తో కలసి ఓ స్పెషల్ సాంగ్‌లో దర్శనమిస్తుంది. ఈ విషయమై మాట్లాడుతూ ఈ సినిమాలో సచిన్ చదివే కాలేజీకి ఓల్డ్ స్టూడెంట్‌గా వాళ్ల ఫంక్షన్ గెస్ట్‌గా వచ్చే పాత్ర నాది. ఎన్టీఆర్ ఏఎన్ఆర్ గ్రూప్ హీరో సచిన్‌తో కలసి చేస్తున్న పాట. ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకముంది. అయినా శ్రీదేవి, ధర్మేంద్ర ఆయన కుమారుడు సన్నిడియోల్‌తో, అక్కినేని నాగేశ్వరరావుతోను ఆయన కుమారుడు నాగార్జునతోనూ కలసిచేయలేదా? మనం చేయాలనేదాన్ని బట్టి ఎదైనా వుంటుంది. సచిన్‌తో నటిస్తున్న సాంగ్ తర్వాత ఇమేజ్ బ్రేక్ అయ్యి జూనియర్ ఎన్టీఆర్ ప్రక్కన హీరోయిన్‌గా చేస్తానేమోనంటుంది.

అందాలతో ఆకట్టుకొంటాను

ప్రేక్షకులను తన అందాలతో ఆకట్టుకొంటానంటూంది హీరోయిన్ కిమ్ శర్మ. హిందీ చిత్రం మొహబ్బతేలో తన గొంతు, డ్యాన్సులతో ఆకట్టుకొన్న ఈ పొగసుగత్తె కిమ్‌శర్మ తెలుగులోనూ ఖడ్గం చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యింది. సినీ పరిశ్రమ గ్లామర్ పరిశ్రమ. సెలీనా, బిపాషా దారిలో గ్లామర్ బాటన నడుస్తా. ఈ బాటలో ప్రేక్షకులను త్వరగా ఆకర్షించవచ్చు. నాలుగైదు సంవత్సరాలైనా వెండి తెరపై హీరోయిన్‌గా వెలగ వచ్చుంటుంది.

విలేఖర్లకు పిలుపు!

గూడూరు, కావలి, సూళ్లూరుపేట, వింజమూరు, సంగం, కోవూరు, ఇందుకూరుపేటలలో జమీన్‌రైతు వారపత్రికకు విలేఖరులుగా పని చేసేందుకు ఉత్సాహమున్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. కనీసం ఇంటర్ వరకు చదువుకొని తమ చుట్టు ప్రక్కల జరిగే సంఘటనలు, విశేషాలు వ్రాసి పంపాలనుకొనే యువకులు పది రోజుల లోపు దిగువ చిరునామాకు దరఖాస్తు చేయవచ్చు. లేదా స్వయంగా సంప్రదించవచ్చు. ఎంపికైన విలేఖరులకు ఆకర్షణీయమైన నెలసరి జీతం ఇవ్వబడుతుంది.

ఎడిటర్

జమీన్‌రైతు

వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354

వారఫలాలు

తేది14.12.2002 నుండి 20.12.2002వరకు వృషభంలో రాహువు; మిథునంలో శని; కర్కాటకంలో గురువు; తులలో శుక్ర, కుజులు; వృశ్చికంలో కేతువు; 16తేది వరకు రవి తులారాశి. ధనుస్సులో రవి, బుధులు; మీన, మేష వృషభ, మిథునాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

సంతోషకరమైన వార్తలు వింటారు. ఆదాయం పెరుగుతుంది. రావలసిన బాకీలు, రుణ సదుపాయాలు సర్దుబాటు కాగలవు. ఉద్యోగులు, అధికారుల సహకారం. గుర్తింపు పొందుతారు. కొత్త వస్తువులు కొనడం, డబ్బు పెట్టుబడికి అవకాశాలు రావడం, శుభకార్యాలు నిర్ణయం కావడం జరుగుతుంది. కుటుంబంలో కొద్ది విభేదాలు ఏర్పడతాయి. బంధువర్గంతో వ్యవహారాలు చెడవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర్ష 1,2పాదాలు)

ఆలోచనలు కలసి వచ్చి పనులు త్వరగా సాగుతాయి. పెండింగ్ పనులు నెరవేర్చుతారు. ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. వాణిజ్య వర్గాలకు మంచి అవకాశాలు తప్పిపోవచ్చు. బంధువర్గ అనారోగ్య విషయాలు వింటారు. ఉద్యోగులకు అధికారుల సహకారం బాగుంటుంది. కొనుగోలు వ్యవహారాలు లాభసాటిగా ఉంటాయి. ప్రయాణాలు చేయవలసి రావచ్చు. విద్యాప్రగతి బాగుంటుంది.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

అధికంగా బాగుంటుంది. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. వాణిజ్య, వృత్తి రంగాలలో వారికి మంచి అవకాశాలు వస్తాయి. ఉద్యోగులకు మంచి గుర్తింపు వుంటుంది. సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు. వారం మొదట్లో ప్రయాణాలు, కొత్త పరిచయాలు, వస్తువులు కొనడం జరుగుతుంది. ఉద్యోగార్హులకు ఉద్యోగ లాభం, విద్యాప్రగతి బాగుంటుంది. రుణాలు సర్దుబాటు చేసుకొంటారు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికస్థితి, ఆదాయం బాగున్నా కుటుంబ పరిస్థితి కొంత ఆందోళనగా వుంటుంది. ఖర్చులపై అదుపు వుండదు. అనుకున్న పనులు ప్రశాంతంగా జరగవు. సన్నిహితులు, బంధువుల వల్ల సమస్యలు రావచ్చు. కొత్త ఒప్పందాలు, ఆలోచనలు నిలబడిపోవచ్చు. ఉద్యోగులు పనిభారంతో శ్రమపడతారు. అధికారుల వత్తిడి ఎక్కువ కాగలదు. రాజకీయ ప్రాబల్యానికి ఆరోపణలు ఆటంకం కాగలవు. విద్యాప్రగతి బాగుంటుంది. వారాంతంలో కొద్ది అనారోగ్యం వుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

అవసరాలు పెరిగి ఆదాయం చాలని స్థితిలో వుంటుంది. వచ్చింది వచ్చినట్లు ఖర్చవుతాయి. పిల్లలవల్ల సమస్యలు. అనుకున్న పనులు సరిగా జరగక ఆందోళన వుంటుంది. కుటుంబ సమస్యలు రాజీ పడతాయి. రావలసిన బాకీలు కొంత మేరకు అందుతాయి. అధికారుల సహకారం, ఉద్యోగులకు గుర్తింపు, గౌరవాలుంటాయి. కొత్త వస్తువులు కొనడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది.

కన్య

(ఉత్తర2,3,4 పాదాలు, హస్త,చిత్త 1,2పాదాలు)

అనుకున్న పనులు సక్రమంగా జరగడానికి ఇతరులు సహాయపడతారు. ఆర్థికంగా బాగుండి, ఆదాయం పెరుగుతుంది. వాణిజ్య విస్తరణలోనూ, పెట్టుబడి రంగాలలోనూ అవకాశాలు బాగుంటాయి. రుణాల సమస్య కొంత పరిష్కారం కాగలదు. కుటుంబంలో చిన్న చిన్న విభేదాలు ఏర్పడుతాయి. విద్యార్థులకు మంచి గుర్తింపు, బంధువులందరికీ ఆరోగ్య లోపం, ఉద్యోగులకు మంచి గుర్తింపు, అధికారుల సహకారం బాగుంటుంది. ఉద్యోగులకు స్థానమార్పు, ఆరోగ్య లోపం వుంటుంది.

పంచాంగం

తేది 16 సోమవారం నుండి ధనుర్మాసం ప్రారంభం.

పండగ నెల ధనుర్మాసంతో పుష్యమాసం కలవలేదు గాబట్టి శూన్యమాసం లేదు. దోషాలు కాదు. డిసెంబరు 29వరకు ముహూర్తాలున్నాయి.

ముహూర్తాలు

తేది15 ఆదివారం ఉదయం 9.29గం.లకు మకరలగ్నాన వివాహ, వ్యాపారాలకు.

తేది19 గురువారం ఉదయం 9.21గం.లకు మకరలగ్నాన వివాహ, వ్యాపారాదులకు సుముహూర్తాలున్నాయి.

డిశంబర్ తిథులు

మార్గశిర శుద్ధ

తేది14 శని దశమి సా 3.32గం.లకు
తేది15 ఆది ఏకాదశి సా 5.44గం.లకు
తేది16 సోమ ద్వాదశి రా 7.40గం.లకు
తేది17 మంగళ త్రయోదశి రా9.45గం.లకు
తేది18 బుధ చతుర్దశి రా 11.15గం.లకు
తేది19 గురు పౌర్ణమి రా12.18గం.లకు
తేది20 శుక్ర పాడ్యమి రా 12.47గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

వృత్తి, వ్యాపార రంగాలలో రాబడి పెరుగుతుంది. బాకీలు పరిష్కారానికి వస్తాయి. కొత్త వస్తువులు కొనడం, వాణిజ్య, వృత్తి రంగాలలో అవకాశాలు, కాంట్రాక్టులు లభిస్తాయి. సోదర, బంధు వర్గాలకి సహాయం చేస్తారు. కొంత మంది వల్ల మాటలు పడతారు. ఆరోగ్యం సరిగా వుండదు. శుభకార్యాలలో పాల్గొనడం, శుభకార్య నిర్ణయాలు జరగడం, అనుకోని ప్రయాణాలు, విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయ వృద్ధి, ఉద్యోగులకు మంచి సమర్థత లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి. ప్రతిపని సరిగా జరగక మానసికాందోళన, మతిమరుపు వుంటుంది. ఆర్థికస్థితి ఆశాజనకంగా వుండదు. ఖర్చుల వత్తిడి ఎక్కువగా వుంటుంది. కుటుంబంలో ఒకరిద్దరికి అనారోగ్యం, ఉద్యోగులకు అధికారుల వల్ల సమస్యలు, పనిబాగా వుంటుంది. అగ్రిమెంట్లు, కాంట్రాక్టు వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. విద్యాప్రగతి బాగుంటుంది. శుభకార్యాల వల్ల ఖర్చులు, ప్రయాణాల శ్రమ తప్పదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆదాయం పెరుగుతుంది. అన్ని విధాల వ్యాపకం పెంచుకుంటారు. తండ్రివర్గ బంధువులకు ఆరోగ్య లోపం. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. వాణిజ్య, పారిశ్రామికులకు మంచి అవకాశం లభిస్తుంది. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. అధికారులతో మైత్రి, స్థానమార్పులుంటాయి. న్యాయపరమైన విజయాలు, విద్యాప్రగతి బాగుంటుంది. రుణ పరిష్కారాలు, మంచి నిర్ణయాలు తీసుకొంటారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

విలువైన వస్తువులు కొంటారు. పత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆదాయం బాగుంటుంది. డబ్బు పెట్టుబడుల విషయంలో, వ్యాపార భాగస్వామ్యాల విషయంలో మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగస్థులకు పని, బాధ్యతలు ఎక్కువ కాగలవు. రాజకీయ వాదులు ప్రతిబంధకాలు ఎదుర్కోవలసి వస్తుంది. అధికార వర్గంతో ఉద్యోగులు, వ్యాపారులు జాగ్రత్తపడాలి. శుభకార్య నిర్ణయాలు జరగవచ్చు.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థిక ఇబ్బందులు తాత్కాలికంగా ఏర్పడి సర్దుబాటు జరుగుతాయి. ఆదాయం సామాన్యంగా ఉంటుంది. వాణిజ్య వర్గాలకు, రాజకీయవాదులకు మంచి సమయం. రావలసిన బాకీలు సర్దుబాటు కాగలవు. ఉద్యోగులకు, అధికారవర్గం నుండి పనిభారం, వత్తిడి పెరుగుతుంది. ఇంటాబయటా శ్రమఎక్కువగా వుంటుంది. విద్యాప్రగతి సరిగా వుండదు. కుటుంబంలో విభేదాలు చేటుచేసుకుంటాయి. పేరు, పెట్టుబడులందు కొద్ది అ[illegible]ంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కుటుంబంలో అనారోగ్య బాధలుంటాయి. ఖర్చు పెరుగుతుంది. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త. శుభకార్య ప్రయత్నాలు వెనుకబడగలవు. మిమ్మల్ని అనుమానించేవారు ఎక్కువ కాగలరు. బంధువులతో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశం వుంది. ఉద్యోగులు, అధికారుల పట్ల అప్రమత్తతగా మెలగాలి. విద్యాప్రగతి బాగుంటుంది. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగార్హులకు అవకాశాలుంటాయి. వస్తువులు పోగొట్టుకోవడం, అనుకోని అనవసర ప్రయాణాలుంటాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

జిల్లాపేరు మార్చడమేమిటి?

నెల్లూరుజిల్లా పేరును పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చాలని ఈ మధ్య ఆర్యవైశ్య సంఘనాయకులు జిల్లా వ్యాప్తంగా ధర్నా చేశారు. పొట్టి శ్రీరాములు గారిది నెల్లూరు కాదు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి. ఇటువంటి త్యాగధనులు దేశవ్యాప్తంగా చాలా మంది వున్నారు. వారి నివాళిగా జిల్లా, గ్రామాలు, వీధిపేర్లుగా ఆ మహనీయులు పేర్లు పెట్టడం సమంజసంకాదు. రాష్ట్రాజధానిలో ఆ మహనీయుని పేరిట చెరగని స్మృతి ఏర్పాటు చేస్తే సరిపోతుంది. అంతేకాని ఎన్నో ఏళ్లుగా పేరు పడ్డ నెల్లూరుజిల్లాపేరు మార్చడమేమిటి?

బుచ్చిరెడ్డిపాళెం *సి. సుజాత*

పసిబిడ్డలకు ఎయిడ్స్ పాఠాలెందుకు?

మనదేశంలో ఎయిడ్స్ వ్యాధి తీవ్రతగతంలో వ్యాపిస్తున్న విషయం ఆందోళన కలిగిస్తూంది. ప్రభుత్వం ఈ వ్యవహారంలో ఈ మధ్యే కళ్లు తెరచి హుదరగొట్టే ప్రచారం మొదలెట్టింది. ఎయిడ్స్ అంటువ్యాధి కాదు; అంటించుకొనేదే. ఈ విషయం చాలా మందికి తెలుసు. ఈ వ్యాధి సెక్స్ వర్కర్స్, లారీ, ట్రక్కుడ్రైవర్లు, విశృంఖల శృంగార పిపాసులకు వస్తుంది. వీళ్లను చైతన్యం చేయాల్సిందిపోయి తొమ్మిది, పదవ తరగతి చదివే వాళ్లకు ఈ వ్యాధి గూర్చి జిల్లా యంత్రాంగం అవగాహన సదస్సులు నిర్వహించడం ఆ పసి మనసులను పాడుచేయడమే. కనీసం ఇంటర్ విద్యార్థుల నుంచి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహించడం బాగుంటుంది.

నెల్లూరు *ఎన్‌బిటి. సుందరి*

పొట్టిశ్రీరాములు గారికి భారతరత్న ఇవ్వాలి

ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం పొట్టి శ్రీరాములుగారు చేసిన త్యాగం అనన్య సామాన్యమైంది. దీనికి గుర్తుగా ఆయన పేరును నెల్లూరు జిల్లాకు పెట్టాలని ఎమ్మెల్సీ నీత రాజశేఖరరెడ్డి ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టారు. జిల్లాలోని నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఈ విషయమై బాగా సహకరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని జిల్లా మంత్రి వ్యవస్థ బ్రష్టుపట్టి పోయింది. రాజకీయ నాయకులు, అధికారులు ఎక్కడ సందు దొరికితే అక్కడ దోచేస్తున్నారు. గాడి తప్పిన వ్యవస్థను చక్కదిద్దేవారు కనుచూపుమేరలో కనపడడంలేదు.

నెల్లూరు *టివి. నారాయణ*

ఎసి విగ్రహాన్ని పట్టించుకోరా?

మునిసిపల్ కౌన్సిలర్‌గా జీవితం మొదలెట్టి అంచెలంచెలుగా మంత్రి స్థాయికి ఎదిగిన స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి నెల్లూరు పట్టణానికి, జిల్లాకు చేసిన సేవలు అనన్య సామాన్యమైనవి. ఆ మహనీయుని స్మృతిచిహ్నంగా ట్రంకురోడ్డులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆ ప్రాంతాన్ని ఎసి సెంటర్‌గా పిలుస్తుంటారు. ఈ ప్రాంతంలోనే నిత్యం ఆయన కుటుంబసభ్యులు తిరుగుతుంటారు. కాని ఎసి విగ్రహం చుట్టూ వుండే ఫెన్సింగ్‌లో రేగుచెట్లు, చెత్తా చెదారం పెరిగిపోయి వుంది. వీటిని తొలగింపజేయడంతోపాటు నెహ్రూ విగ్రహం వద్ద మాదిరి అందమైన ఫౌంటెన్, లైట్లు ఏర్పాటుచేసి పూలమొక్కలు పెంచితే బాగుంటుంది.

నెల్లూరు *పి.సుందరరాజు*

బుచ్చి గ్రంథాలయంలో కరెంట్ లేదు

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కనే వున్న జిల్లా గ్రంథాలయ సంస్థ నేతృత్వంలో నడిచే గ్రంథాలయంలో చీకట్లు కమ్ముకొని వున్నాయి. నాలుగు నెలల క్రితం ఇక్కడి గ్రంథాలయంలోని విద్యుత్ మీటరును ఓ అగంతకుడు ధ్వంసం చేయగా, అప్పటినుంచి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. విద్యుత్ కార్యాలయ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రంథాలయాధికారి చెబుతున్నారు. బుచ్చివాసియైన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛేర్మన్ ఈ విషయమై స్పందిస్తే బాగుంటుంది.

బుచ్చిరెడ్డిపాళెం *ఎం. సుధీర్*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

తరాల వయస్సప్పుడు పండ్లు వూడిపొయ్యాయి. ఇప్పుడు తిరుగా 32 పండ్లు కొత్తవి వస్తున్నాయట. కొద్ది సంవత్సరాలలోనే పూర్తిగా నలుపు వెంట్రుకలు కలిగి వుండగలనని బాబా విశ్వాసం.

మహారాజా రంజిత్‌సింగ్‌ను ఒకసారి ఇతను సందర్శించడం తటస్థించగా పఠాన్‌కోటలోనూ మరికొన్నిచోట్ల జాగీర్లు బహుకరించాడట. బాబా కుమారుల్లో ఒకరు ఇంకా జీవించి వున్నారు. ఒకరు 125ఏట చనిపొయ్యారట. అతని కుమారుని మనుమలు అప్పుడే తండ్రులు గూడా. అంటే బాబా నారాయణ్ సింగ్ మనుమలకి మనుమలున్నారన్నమాట.

నెల్లూరు ముచ్చట్లు

ఉల్కా పాతం

4 తేది సాయంత్రం ఒక పెద్ద నక్షత్రం తూర్పునుండి పడమర దిక్కుగా పడ్డట్టు నెల్లూరు మండలంలో గూడా కనిపించింది. దిగ్భ్రమ గలిగించిన ఈ వెలుగు చంద్రమండలమే జారిపడ్డదా అనిపించింది. ఈయల్కాపాతానికి దైవజ్ఞులు యేమి వ్యాఖ్యానిస్తారో!

వైస్ ఛేర్మన్

9 తేది మున్సిపల్ వైస్ ఛేర్మన్‌గా శ్రీ మహబూబ్‌ఖాన్ సాహెబ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అభినందిస్తున్నాం. ధనవంతుడు, అన్ని కోర్కెలు తీరినవి. ఇక ఈ ముద్దు ముచ్చట గూడ తీర్చుకోనీయండి పాపం.

-విమర్శకుడు

సినిమా

జమీన్‌రైతు తేనీటి విందు

నెల్లూరులో ప్రదర్శింప బడుతున్న 'దాస'ని చూచేందుకు నిర్మాత శ్రీ లక్ష్మీరాజ్యం, డైరక్టర్ రంగనాధదాస్ నటులు ఎన్వీ రామారావు, చలం గారలు వచ్చిన సందర్భంలో 10 తేది ఉదయం వారికి 'జమీన్‌రైతు' తేనీటి విందొసంగినది. 'దాసి' నిర్మాతలు ప్రజాభ్యుదయ చిత్రాలు నిర్మించి, పురోభివృద్ధి పొందాలని ఆకాంక్షిస్తూ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ రామానాయుడుగారు ముచ్చటించారు. అవాజ్యంగా తమకిచ్చిన ఈ సన్మానానికి రంగనాధదాస్‌గారు కృతజ్ఞత తెల్పారు.

నెల్లూరు సంగతులు

4వ పేజీ తొరవ

కొనివారు లేరు. బత్తలూరు బస్టాండ్ నుంచి జిమ్స్‌గార్డన్ వరకు పరమ ఛండాలంగా, సాయిబాబా గుడి నుంచి మహేశ్వరి - పరమేశ్వరి కళ్యాణ మంటపాల వరకూ గుంటలు మిట్టలుగా, రామలింగాపురం నుంచి గోమతి స్కూల్ సెంటర్ వరకూ దరిద్రంగా తయారైన ఈ రోడ్డులో ప్రయాణం నరకయాతనగా వుంది. తాత్కాలిక మరమ్మత్తుల పేరకాసింత కంకర, తారు 'స్ప్రే' చేసి మట్టి వల్లి అధికారులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకొంటున్నారు. రోడ్డుకు శాశ్వత మరమ్మత్తులు చేసి ప్రయాణాలకు అనువుగా మలచాలనే స్పృహమాత్రం ముఖ్యమంత్రి మందలించి వెళ్లినా అధికారులకు రావడం లేదు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధి 57వ జన్మదినోత్సవాన్ని బట్వాడి పాళెం సెంటర్‌లో పిసిసి పంచాయితీరాజ్ సెల్ కన్వీనర్ మందాబాబి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పిసిసి మాజీ సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిచేతులమీదుగా బెడ్‌షీట్లు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ హిందూ సాంప్రదాయాల ప్రకారం స్వచ్ఛమైన కాశ్మీర్ పండితుల పోరోహిత్యంతో,పవిత్రమైన గంగానీళ్లు నెత్తిన చల్లుకొని, అగ్నిసాక్షిగా రాజీవ్‌గాంధీని పెళ్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలయ్యే స్థాయికి ఎదిగారు. రాజీవ్‌ను పోగొట్టుకొని వైధ్యవం పొందాను.ఆయన బిడ్డలకు తల్లినయ్యాను. ఈ గడ్డలోనే భారతీయురాలిగా మరణిస్తానన్న ధృడ దీక్షను చాటిచెప్పిన సోనియాగాంధీని మతచాంధసులు విదేశీయురాలనడం సిగ్గుచేటన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మొహియుద్దీన్, జంగాల గోపి, రామకృష్ణ, కిషోర్‌బాబు, ప్రశాంత్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజకీయ శిరచ్ఛేదం తప్పదు

తనపై అసత్య ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు రాబోయే ఎన్నికల్లో రాజకీయ శిరచ్ఛేదం తప్పదని సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి జోస్యం చెప్పారు. 9తేది ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో విలేఖరులతో మాట్లాడుతూ అలీపురం గోడౌన్లలో దొరికింది కల్తీ ఎరువులని రిపోర్టు వచ్చింది. వ్యవసాయశాఖ ఈ విషయమై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేస్తుందన్నారు. ఈ వ్యవహారంలో విషయాలన్నీ బయటపడాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ, రెడ్‌క్రాస్ సిమెంట్ కుంభకోణం వ్యవహారంలో సిబిసిఐడి దర్యాప్తుకు ఆదేశించామని చెప్పారు.

అంగవైకల్యం అడ్డుకాదు

వికలాంగుల మానసిక వికాసానికి శ్రీడలు ఎంతో దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ ఎస్. ఎస్. రావత్ అన్నారు. సోమవారం ఎసి. సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వికలాంగులు శారీరక అసమానతలు ఎదుర్కొని తమ శక్తి సామర్థ్యాలు చూపి క్రీడలలో రాణిస్తున్నట్లు తెలిపారు. అంగవైకల్యం అనే భావన మరచి సమాజంలో అందరితో సమానంగా కలిసి జనజీవన స్రవంతిలో ఆదర్శవంతమైన జీవితం గడపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కొరకు ప్రత్యేక రాయితీలు కల్పించి వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకొంటుందన్నారు. ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు సాధారణ వ్యక్తులకంటే అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతున్నారని కొనియాడారు. వికలాంగుల సహకార సంస్థ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాసులు నాయుడు, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకయ్య తదితరులు ఈ సభలో మాట్లాడారు.

నీటిని పొదుపుగా వాడండి

మానవ మనుగడకు అవసరమైన నీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని జిల్లాకలెక్టర్ జి. అనంతరాము చెప్పారు. గోల్డన్ జూబ్లీ హాల్‌లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి నీరు, భూమి, నీటి వసతి అనే అంశం మీద జిల్లా అధికారులతోజరిపిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నీరు-మీరు వంటి కార్యక్రమాల ద్వారా భూమిలో జలశాతం పెరిగిందని అయితే అంతకంటే ఎక్కువ నీటిని వృధాగా వాడడంవల్ల మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశం వుందన్నారు. జిల్లాలో ఇటీవల కాలంలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని నీటిని పొదుపుగా వాడాలన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. జిల్లాలో రొయ్యల పరిశ్రమలో నీళ్లను ఎక్కువగా వాడుతున్నారన్నారు. జిల్లా భూగర్భ జల అధికారి సుబ్బరామిరెడ్డి, డిఎఫ్‌ఓ వెంకయ్య తోపాటు ఎమ్మార్వోలు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్

4వ పేజీ తొరవ

ప్రాంతంలో వున్న కూల్‌డ్రింక్ షాపువద్ద మద్యం సేవిస్తున్న యువకులు వళ్లు తెలియని స్థితిలో దారినపోయే స్కూటర్లు ఆపుతున్నారు. చిల్డ్రన్స్ పార్కులోనూ మందుబాబులు బహిరంగ సేవనం చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. టౌన్‌లోని బ్రాందీ షాపులవారు ఒక్కొక్కరు ఎక్సైజ్ పోలీసులకు ఐదువేలు, ఎఆండ్ ఆర్డర్ పోలీసులకు రెండువేలు లెక్కన ప్రతి నెలా లంచమిస్తారు. ఈ ఆదాయానికి కూల్‌డ్రింక్ షాపుల ఆదాయం బత కూడదంటే అన్ని వ్యవహారాలు తెలిసి కూడా రెండు శాఖల వారు మూరుకొంటున్నారు. ప్రభుత్వం, సివిల్, ఎక్సైజ్ పోలీసులు ఆదాయం చూసుకొని మురిసిపోతూ ప్రజాజీవనానికి మందుబాబులు ఆటంకం కల్గిస్తున్నా పట్టించుకోని స్థితికి దిగజారిపోతే ఎలా?

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

అధికారిగా, ప్రకాష్‌రాజ్ ముస్లిం యువకుడిగా ఆకట్టుకునే నటన ప్రదర్శించారు. ఈ చిత్రంలో ప్రేమ, వినోదం కూడా బాగాపండాయి. శాంతి, సౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలనే దర్శకుని తపనకు ఒక అద్భుత చైతన్యరూపం ఈ చిత్రం.

సినిమా

9వ పేజీ తొరవ

అని నిర్మొగమాటంగా చెప్తుంది. తుళ్లువదో ఇల్లమై చిత్రాన్ని అల్లరి నరేష్‌ను హీరోగాపెట్టి తెలుగులో రీమేక్ చేస్తున్నారు. ఇందులో కూడా పిరిన్ హీరోయిన్. తమిళంలో తనకు వరుసగా మరో మూడు హిట్లు వస్తే ఆ ఇమేజ్‌తో తారా పథంలోకి రివ్వున దూసుక పోగలనని, సిమ్రాన్‌లా బిజీ హీరోయిన్ అయి, తన కంటూ ఒక ఇమేజ్ సృష్టించుకొంటానంటూంది.

షకీలా శాపనార్థాలు

మళయాళ సూపర్‌స్టార్లు మమ్ముట్టి, మోహన్‌లాల్ ఏకమై మళయాళ సెక్సీ క్వీన్‌గా పేరుగాంచిన, నెల్లూరువాసి షకీలాను ఆ పరిశ్రమనుంచి వెళ్లగొట్టిన విషయం పాఠకులకు విదితమే. దీంతో షకీలా మూటాముల్లె సర్దుకొని చెన్నైలో మకాం పెట్టింది. ఏ మాత్రం గ్యాప్ లేకుండా తమిళ, తెలుగు చిత్రాల్లో అవకాశాలు చేజిక్కించుకొంటూంది. షకీలాను వెళ్లగొట్టిన తర్వాత మమ్ముట్టి, మోహన్‌లాల్ నటించిన తాండవమ్, ఖయ్యోట్టమ్ దూరతు చిత్రాలు సూపర్ ప్లాప్ అయ్యాయి. ఈ విషయమై చాలారోజుల తర్వాత షకీలా నోరువిప్పుతూ మళయాళ పరిశ్రమకు నేను మచ్చన్నారు. షకీలాను వెళ్లగొడితే చిత్రపరిశ్రమ బాగుపడుతుందన్నారు. ఆ పెద్దలు ఇప్పుడేం సాధించారు. నేను మాత్రం ప్రేక్షకులు దయ చూపించడంవల్ల తెలుగులో ఆరు, తమిళంలో ఆరు చిత్రాల్లో నటిస్తున్నానని చెప్పుకొచ్చింది.

ఆర్యన్‌కు పెళ్లయ్యిందా?

దర్శకుడు ఇవివి సత్యనారాయణ కుమారుడు ఆర్యన్‌ను పెద్దహీరోను చేయాలని రామానాయుడును ఒప్పించి హాయ్ చిత్రాన్ని తీశాడు. చెన్నైలో చదువుకొంటుండిన ఆర్యన్ అక్కడో అమ్మాయిని ప్రేమించాడు. ఈ విషయం తెలుసుకొన్న ఇవివి మనసు చెన్నైలోను, మనిషి హైదరాబాద్‌లో ఎందుకని తమిళంలోనే నటించమని స్పష్టంగా చెప్పేశాడట. దీని మూలంగానే ఆర్యన్‌తో తీయాలనుకొన్న తొట్టిగ్యాంగ్‌లో తన రెండవ కుమారుడు



సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా బట్వాడిపాళెం సెంటర్‌లో పేదలకు దుప్పట్లు పంచుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. ప్రక్కన కార్యక్రమ నిర్వాహకుడు మందా బాబ్జి తదితరులున్నారు.

నరేష్‌ను హీరో చేశాడు. ఈ సినిమా బిజీలో ఇవివి వుండగా ఆర్యన్‌రాజేష్, చెన్నైలో సైలెంట్‌గా పెళ్లిచేసుకొన్నాడన్న వార్త గుప్పుమంది. ఈ విషయమై ఇవివి పెదవి విప్పడం లేదు. ఆర్యన్ కూడా ఫోనులో అందుబాటులో లేడు. పిల్ల పసిహృతులు మాత్రం ఈ సంగతి నిజమని ధృవీకరిస్తున్నారు.

షష్టిపూర్తి సింహావలోకనం

`రసిక'

నిన్న మొన్న యైనట్లున్నది నేను
పణతుల వారివీధిలో, అప్పటి కూరల మార్కెట్టువీధిలో
కేరుమంటూ ప్రవేశించి;
నా లేత బుడిబుడి నడకల వయసు కావీధి
యౌవనంలో నేను తిరుగాడిన మన్‌హట్టన్ వీధికి
ఏ మాత్రం తీసిపోయేది కాదు;

***

నిన్న మొన్నయైనట్లున్నది నేను
సీఏయం హైస్కూలులో ఆరేళ్లు చదువుకొని;
ఆ పాఠశాల భవంతులు, క్రీడామైదానాలు
నేను ఉన్నత విద్యనభ్యసించిన టాటా, బిర్లాలు నెలకొల్పిన
విద్యాసంస్థల ప్రాంగణాలముందు
ఏ మాత్రం తీసిపోయేవి కావు అప్పటి దృష్టికి;
ఇప్పటి నాలోని బాల్యదృష్టికిన్నూ!

***

నిన్న మొన్న యైనట్లున్నది
లేట్ టీన్స్‌లో ఒక హిందీ సినిమా చూసి ఈ కలం పేరుతో
సమీక్షవాసి; అది జమీన్‌రైతులో ప్రథమ రచనగా అచ్చై;
నలభై రెండేళ్లుగా, ఆ పత్రిక నా గద్య, పద్యరచనలను
ఎంతో మక్కువతో ప్రచురిస్తూనే వుంది ఈకవితతో సహా;
ఆ `గూంజ్ ఉఠీషెహనాయ్'నాలో మేల్కొలిపిన
సారస్వత సన్నాయి యింకా మ్రోగుతూనే వున్నది

***

నిన్న మొన్న యైనట్లున్నది నేను
అసిస్టెంటు లెక్చరర్‌గా క్లాసు రూమ్‌లో ప్రవేశించి
ఒకింత బిడియంతో, అనుభవరాహిత్యంతో;
ముప్పది మూడేళ్లకు పైగా సాంకేతిక కళాశాలల్లో
ఒజ్జవృత్తిని నిబ్బరంగా నిర్వహించి
ఛాత్ర సాహస్రాన్ని తర్ఫీదు చేసి,
దేశ, విదేశాలలో వారు గడిస్తున్న పేరును చూసి
మురిసిపోతూ, పులకించిపోతూ
పదవీ విరమణ చేస్తున్న వేళ
తలచుకొంటున్నాను అప్పటి నా తొలి అనుభవాన్ని

***

అనేకానేక అనారోగ్యపు బాధలు
అనేకానేక ప్రాపంచిక అశాంతులు
అనేకానేక అపార్థాలు, అవమానాలు
భరించి, సతమతమైనా గూడా
నాలోని కవి, ఒజ్జలు మాత్రం
పెరుగుతూనే వచ్చారు
తమ ధర్మం నిర్వహిస్తూనే వచ్చారు;
ఇప్పుడు ఒజ్జకు విశ్రాంతి చిక్కింది
కవికి పని రెట్టింపైంది
ఆ పనిలోనే ఈ జీవుడు
పరమాత్మను వెతుక్కుంటూ వెడతాడు
ఆ పరమ పురుషునిలో లీనమవుతాడు తప్పక.

IS:694 CM/L 6261260 Duraflex® Cables Ph: 2333249
HOUSE WIRING, INDUSTRIAL & AQUA CULTURE CABLES
GO FOR THE BEST
SURYA Ph: 2331366
RIGID PVC PIPES
ELECTRICAL, PLUMBING & AGRICULTURE

జిల్లావార్తలు

కవ పేజీ తొరవ

పాడు మండలం వరకు పాకాయి. గత సోమవారం కాంగ్రెస్ నాయకుడు మేకపాటి శేఖరరెడ్డి స్వగ్రామం ప్రక్కనే జిల్లా మంత్రి చంద్రమోహన్‌రెడ్డిని పర్యటింపజేసి ఆయన సమక్షంలోనే ఏడుమంది సర్పంచ్‌లను వారి అనుచరులను తెలుగుదేశం తీర్థం యిప్పించి, పార్టీ సభ్యత్వం స్వీకరింప జేయటంలో ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి విజయం సాధించారు. ఈ మార్పిడి మూలంగా మండలంలో మొత్తం 23పంచాయతీలకు గాను 18మంది సర్పంచ్‌లు దేశం పక్షంలో వుండగా, కాంగ్రెస్‌కు ఐదు మంది మాత్రమే మిగిలారు. ఇలాంటి పరిస్థితి ముంచుకొస్తుందని ముఖ్య అనుచరులు ఉదయగిరి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మేకపాటి శేఖరరెడ్డి చెవిన వేసినా ఆయన పట్టి పట్టనట్లు వ్యవహరించారని, నిరోధించే ప్రయత్నం చేయలేదని తెలుస్తుంది.నియోజకవర్గంలో రాజకీయంగా ఎక్కడ చర్చ జరిగినా, మేకపాటి శేఖరరెడ్డి ఈ విషయంలో ఎందుకు మౌనం వహించారన్నదే ప్రచారం జరుగుతూంది. గత సోమవారం సింగనపల్లెలో జరిగిన ఒక కార్యక్రమంలో బాబోలు, సింగనపల్లె, బూదవాడ, చిలకపాడు, చుంచులూరు, భీమవరం, నందవరం సర్పంచ్‌లు పుట్టం పద్మనాభరెడ్డి, మేకల శ్రీనివాసులు, దొరసాల ఆదిలక్ష్మమ్మ, ఇందూరు నరసింహారెడ్డి, ఈటి సుబ్బమ్మ, తల్లపనేని చిన్నయ్యల తోపాటు తటస్థులుగా వుండి స్థానికంగా ప్రాముఖ్యం గల రావా రత్నారెడ్డి, ఎ.నరసింహారెడ్డి, బి.రామచంద్రారెడ్డి, గోపవరం కాశిరెడ్డిలు తెలుగు దేశంలో చేరి సభ్యత్వం స్వీకరించారు. అలాగే వింజమూరు, సీతారాంపురం మండలాల్లో కూడా అనేకమంది సర్పంచ్‌లు కాంగ్రెస్ నుండి దేశంలోకి వచ్చేందుకు మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తూంది. ఇకనైనా మేలుకోకపోతే మేకపాటి సోదరులు వ్యూహానికి అర్థమే మిగలదన్న అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో వుంది.

రాపూరు స్టేషన్‌లో పగలే ఫిర్యాదు చేయాలి

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఏ సమయంలో వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. రాపూరు స్టేషన్‌లో మాత్రం పొద్దుగూకక ముందే వెళ్లి ఫిర్యాదు చేయాల్సిందే. రాత్రి ఏడు గంటలు దాటాక నరమానవుడు స్టేషన్ పరిసరప్రాంతాలకు రావడానికి పోలీసులు ఒప్పుకోవడం లేదు. నక్సలైట్ల దాడుల భయంతో పోలీసులు రాత్రి సమయాల్లో ఎవరినీ లోపలకు రానీయడం లేదు. దీని పల్ల స్టేషన్ ముందు చెక్‌పోస్ట్ పెట్టారు. చీకటి పడగానే రెండు ఇనుప స్తంభాలను స్టేషన్ ముందు అడ్డంగా దించేస్తారు. అదనపు సిబ్బంది పహారాకు నిలబడిపోతారు. స్టేషన్ ముందు మనిషి కనపడగానే సిబ్బంది కేకలు పెట్టి హడలు పుట్టించేస్తారు. దీంతో గ్రామీణులు స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడి పోతున్నారు. ఈ లోపుగా ఫిర్యాదుదారుడికి అన్యాయం జరిగి పోతోంది. స్టేషన్‌కు నక్సలైట్ల ముప్పుంటే అదనపు బలగాలు పెట్టాలి. ఈ సాకుతో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలను రాత్రిళ్లు స్టేషన్ గడప తొక్కనీయకుండడం భావ్యమా?

పొదుపు మహిళలను ప్రశంసించిన మంత్రి

పొదుపులక్ష్మి మహిళలు సంక్షేమ, సామాజిక కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటూ ప్రభుత్వ పథకాలకు చేయూతనిస్తున్నారని సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 7తేది డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో పొదుపులక్ష్మి పరస్పర మహిళా సహాయ బ్యాంకును మంత్రి ప్రారంభించారు. మహిళా సభ్యత్వానికి వాటా మూలధనం వంద రూపాయలు చెల్లిస్తూ 229 గ్రూపులు డక్కిలి మండలంలో మహిళా బ్యాంకును స్థాపించుకోవడం పొదుపు ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని ఆనందాన్ని కల్గిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఐఆర్‌డిపి క్రింద డ్వాక్రా సంఘాలకు ఇచ్చే సొమ్ముకు తోడు రాష్ట్ర ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్‌ను ఇవ్వడం పట్ల మహిళలకు స్వయం ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. బ్యాంకర్లు కూడా మహిళా గ్రూపులకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని మంత్రి తెలిపారు. డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ జగన్మోహన్, గూడూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం రెడ్డి, సినీ నటి శారద, డక్కిలి, వెంకటగిరి జడ్పీటిసిలు అత్తిలి కృష్ణయ్య, రామదాసు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

చైన్ బ్యాచ్‌లు

5వ పేజీ కొరవ

ణం. వీరిపై ఐసి యాక్టు, ఫర్టిలైజర్ యాక్ట్‌లోని వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయాలన్నారు. మండలాధ్యక్షుడు మెట్టా చంద్రశేఖరరెడ్డి, దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, వాడా వేణుగోపాల్‌రెడ్డి ధర్నాకు నాయకత్వం వహించారు.

గుట్కా

5వ పేజీ కొరవ


లోని పరిమళా లాడ్జిలో గుర్తు తెలియని 30సంవత్సరాల యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. ఆ రోజు ఉదయం ఇద్దరు వ్యక్తులు లాడ్జికి వచ్చి తమకి నెల్లూరు అని, రాత్రికి రైల్లో స్నేహితులు వస్తారని గది కావాలని అడిగారు. పేరు రెడ్డి, కావలి, నెల్లూరు అని అడ్రస్ కూడా వ్రాయగా మేనేజర్ నాల్గవ నెంబర్ గది కేటాయించారు. పగలంతా రూమ్‌లో టివి చూస్తూ గడిపి సాయంత్రం పట్టణంలో తిరిగివస్తూ, టిఫిన్ పొట్లాలు కూడా తెచ్చుకొని గదిలోకి వెళ్లి తలుపేసుకొన్నారట. రాత్రి 12గంటల సమయంలో గది తీసుకొన్న ఇద్దరిలో ఒకరు లాడ్జి వాచ్‌మెన్ దగ్గరకు వచ్చి తమ వారు రైలుకువచ్చే టైమ్ అయ్యిందని వాచ్‌మెన్‌కు చెప్పి తలుపులు తీయించుకొని బయటకు వెళ్లిపోయాడు. ఒంటి గంట ప్రాంతంలో తనిఖీ నిమిత్తం వచ్చిన పోలీసులు నాల్గవ నెంబరు గది వద్దకు వెళ్లి నిలబడ్డారు. బయట గొళ్లెం వేసివుండడంతో తీసుకొని లోనికి వెళ్లగా ఒక వ్యక్తి మంచం మీద దుప్పటి కప్పుకొని పడుకొని వున్నాడు. దుప్పటి తొలగించడంతో వ్యక్తి మెడకు గట్టిగా పురికోస బిగించి వుండింది. ఈ వ్యక్తి అప్పటికే ప్రాణాలు కోల్పోయాడు. ఇదే తరహాలో ఈ ఏడాది ఫిబ్రవరి 4తేది సూర్యలాడ్జిలో హత్య జరిగింది. పోలీసులు మొక్కుబడి దర్యాప్తు జరిపి వూరుకొన్నారు. ఏడాదిలోనే మళ్లీ లాడ్జిలో హత్య జరగడంతో పట్టణంలో చర్చనీయాంశమయ్యింది.



ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని సర్వాయిలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న దుత్తలూరు జడ్పీటిసి మైటి నాయుడు. వేదికపై ఎమ్మెల్యే విజయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మూదాల జానకిరాం, దంతులూరి వెంకటేశ్వర్లు, పాలరత్తయ్య తదితరులున్నారు.

జమీన్‌రైతు
తెలుగు వార పత్రిక
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగాతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

అభిమాన పత్రికతో అందమైన బహుమానం



జమీన్‌రైతు చందాదారులందరికీ
నూతన సంవత్సర కానుకగా
ఆర్వాట్ కంపెనీ
అందమైన వాల్ క్లాక్

1-12-2002 నుంచి 31-3-2003 లోపు చందాదారులుగా చేరే వారికి మరియు రెన్యువల్ చేసే పాత చందాదారులకు ఈ బహుమానం అందుతుంది.



కేవలం రు150ల చందాతో -

* సంవత్సరం పాటు వారం వారం జమీన్‌రైతు
* మీ ఇంటికి అలంకరణగా వాల్‌క్లాక్
* కొనరు లాభం - పోస్టు ఖర్చు ఉచితం

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక
జమీన్‌రైతు పత్రిక

HOUSE SALE AT MADRAS
Posh locality, Centrally located
Near STELLA MARRIES COLLEGE
2-25 grounds, 57,000S.F. Built
(24,000+24,000+900) 3 Flats
CALL HARI BABU - NELLORE
0861 - 2328359

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore